PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 11.01.2013, శుక్రవారం

సంపుటి : 32 సంచిక : 32

పేజీలు : 12+8, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ?
సంరక్షణ కొరకు...

పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)



Dr. T. Ravikumar's
రిచ్ హాస్పిటల్
రవి చిన్నపిల్లల హాస్పిటల్

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com

## వై.యస్. స్ఫూర్తిగా... మారిన మనిషిగా...

# బాబు అడుగులు





చిత్తూరుజిల్లాలోని నారావారిపల్లికి చెందిన నారా ఖర్జూరనాయుడు, అమ్మణ్ణమ్మల కుమారుడు నారా చంద్రబాబునాయుడు. ఆయన పదవులను వెతుక్కుంటూ ఏనాడూ వెళ్ళలేదు. అన్ని వేళలా పదవులే ఆయన్ని వెదుక్కుంటూ వచ్చి వరించాయి. కాలేజీరోజుల్లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ఆయన మొదలు పెట్టాడు.

1978లో 20శాతం టిక్కెట్లను యువతకు కేటాయించే ప్రక్రియలో భాగంలో కాంగ్రెస్‌పార్టీ తొలిసారిగా చంద్రగిరి నియోజకవర్గం నుండి చంద్రబాబుకి టిక్కెట్టిచ్చింది. 28సంవత్సరాల వయస్సులో రాష్ట్ర అసెంబ్లీకి వెళ్లిన ఆయనను అనూహ్యంగా సాంకేతికశాఖతో పాటు సినీమాటోగ్రఫీ మంత్రిత్వశాఖలు వరించాయి. ఆనాటి ముఖ్యమంత్రి టి.అంజయ్య క్యాబినెట్‌లో సినిమాటోగ్రఫీ మంత్రి కావడంతో నాటి మహానటుడు డాక్టర్ నందమూరి తారకరామారావుతో సాన్నిహిత్యం ఏర్పడడం... ఆ సాన్నిహిత్యం మామా అల్లుళ్ళ బంధంగా మారిపోవడం చంద్రబాబుని వెతుక్కుంటూ వచ్చిన అదృష్టాలే.

నందమూరి భువనేశ్వరి నారా భువనేశ్వరిగా మారిన నాటి నుండి చంద్రబాబు దశ, దిశ రెండూ మలుపు తిరిగాయి. 1982లో అసెంబ్లీ ఎన్నికలకు 9నెలల ముందు తన మామ యన్.టి.ఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించడం 1983లో జరిగిన ఎన్నికలలో తాను కాంగ్రెస్ అభ్యర్థిగానే చంద్రగిరి నుండి మళ్ళీ పోటీచేయడం, అప్పటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెంకటరామానాయుడు చేతిలో చిత్తుగా ఓడిపోవడంతో చంద్రబాబు దృష్టి మామ పార్టీపై పడింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా కాంగ్రెస్‌పార్టీని రాష్ట్రంలో మట్టికరిపించిన తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును వూహించిన "బాబు" మావకు జైకొట్టి కాంగ్రెస్‌కు గుడ్‌బాయ్ చెప్పేశాడు. ఆనాడు "బాబు" తీసుకున్న నిర్ణయమే తన జీవితంలో అత్యంత కీలకమైందిగా "బాబు" చరిత్రలో మిగిలిపోతుంది. ఆ నిర్ణయం సుదీర్ఘకాలం రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రిగా ఇప్పటివరకూ చంద్రబాబుని (మిగతా 5వ పేజీలో)

## ప్రపంచ స్థాయిలో పక్షుల పండుగ


(వార్త 5వ పేజీలో)





## హైకోర్టు మాజీన్యాయమూర్తి "దశయ్య" ఇక లేరు

(వార్త 2వ పేజీలో)



పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
చందాదారులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు.
సం/-

## ఎగిసే యువకెరటం.. మెరిసే ఆశాకిరణం...

# రవిచంద్ర

లాయర్ ప్రత్యేకం

లోపలి పేజీల్లో...





Happy Birthday

We wish a very
Happy and Healthy Future to
J.V.REDDY GARU
on completion of 80 Years
on 7th January 2013


G.ARUN KUMAR TALACHEERU RAGHAVENDRA RAO

GUNAPATI LAY-OUT
Nellore - Mypadu - Indukurpet Junction
D.No. 15/465, Venkataramapuram, Nellore.
Mobile: 94914 51115, e-mail: gunapatilayout@gmail.com

PDF Compressor Free Version








## బాబుతో బంధం..

# పార్టీతో అనుబంధం


చంద్రబాబు నాయుడు పాదయాత్రలో

1993లో జరిగిన కోవూరు ఉపఎన్నికల సందర్భంగా ఆనాటి అభ్యర్థి విజయం కోసం ఇన్‌చార్జీ హోదాలో నారా చంద్రబాబునాయుడు చేసిన కృషి బీద రవిచంద్రను బాగా ఆకట్టుకుంది. అప్పటికే రాజకీయంలో ఆరితేరిన చంద్రబాబు ప్రచారశైలి, ఓటర్లను ఆకట్టుకోవడానికి వారిని పార్టీ వైపు తిప్పుకోవడానికి బాబు ప్రదర్శించిన రాజకీయ చతురత ఇవన్నీ బీద రవిచంద్రలో చంద్రబాబు పట్ల అభిమానాన్ని అపారంగా పెంచేసింది. అప్పుడప్పుడే రాజకీయాలు వంటబట్టించుకుంటుండిన రవికి చంద్రబాబుతో గడిపిన క్షణాలు ఎన్నో పాఠాలు నేర్పించాయి.

1999లో ఎన్నికలలో వెంకటగిరి నియోజకవర్గం నుండి బి.సి. సామాజిక వర్గ ప్రతినిధిగా బీద మస్తాన్‌రావు అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారయినప్పటికీ, అల్లూరులో ఆనాడు తెలుగుదేశం ప్రత్యక్షంగా పోటీ చేస్తుండడంతో "ఆదాల" గెలుపు బాధ్యతలను తమ భుజస్కంధాలపై వేసుకొని వెంకటగిరి టిక్కెట్‌ను నిరాకరించడంతో "బీద" సోదరుల పట్ల చంద్రబాబులో అపార నమ్మకం, అభిమానం ఏర్పాడ్డాయి. పార్టీ కోసం సోదరులు చేస్తున్న కృషికి ఆయన ముగ్ధుడయ్యాడు. అనంతరం 2001లో జరిగిన జడ్‌పి ఎన్నికలలో జిల్లా పరిషత్‌ను బీదా సోదరులకు అప్పజెప్పినా ఆప్పట్లో జరిగిన కొన్ని సంఘటనల వల్ల అది తెలుగుదేశం ఖాతాలో పడలేదు.

మొట్టమొదటిసారి కలసినప్పడి నుండీ రవిచంద్ర అంటే చంద్రబాబుకి ప్రత్యేకమైన అభిమానం. రవిచంద్రపై వున్న నమ్మకంతోనే రాష్ట్ర తెలుగు యువత కిరీటాన్ని ఆయనకు ధరింపజేశాడు. యువత అధ్యక్షుడిగా "రవి" చేసిన కృషి సాధించిన ఫలితాలను దృష్టిలో వుంచుకొని నేడు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పాడు.

1993 నుండీ 2013దాకా దాదాపు 20సంవత్సరాలు చంద్రబాబుకి రవిచంద్రకి ఒకరంటే ఒకరికి మంచి అవగాహన వుండడంతో వీరిద్దరి రాజకీయ ప్రస్థానం సాఫీగా సాగిపోతుంది.

# మెరిసే ఆశాకిరణం..

(1వ పేజీ తరువాయి)

పార్టీలో యువత ప్రాధాన్యతను పెంచి రాష్ట్రమంతా పర్యటనల ద్వారా తెలుగుదేశంపార్టీ భవిష్యత్ కోసం లక్షలాది మంది యువతను చైతన్యపరచడంలో ఈ యువనాయకుడిది అతి కీలకపాత్ర అని చెప్పడం అతిశయోక్తి కాదేమో. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు శాతాన్ని పెంచడానికి ఈ పదవి, పర్యటనలు రవిచంద్రకి ఎంతో ఉపకరించాయి.

రాజకీయాలు మనకెందుకు రవీ అని చెప్పిన తన సోదరుడు మస్తాన్‌రావుని సైతం పార్టీ పట్ల, పార్టీ కార్యక్రమాల పట్ల ఆకర్షితుడయ్యేలా స్ఫూర్తిని కల్పించి ఏకంగా కావలి నియోజకవర్గం నుండి మస్తాన్‌రావుని శాసనసభ్యుడిగా గెలిపించి, అన్న ఆశయాల కోసం, పార్టీ అభ్యుదయం కోసం సమపాళ్లలో కృషిచేసిన అభినవ లక్ష్మణుడిగా ఆయనను పార్టీ శ్రేణులు అభివర్ణిస్తుంటాయి. 2011లో జరిగిన యం.యల్.సి ఎన్నికల్లో విజయం దగ్గరగా వచ్చి దూరమైనా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో, చెక్కుచెదరని ధైర్యసాహసాలతో తన భవిష్యత్ ప్రణాళికకు రూపకల్పన చేసుకుని ముందుకు సాగాడే తప్ప, ఎక్కడా అధైర్యపడలేదు.

రవిచంద్ర ఒక సైనికుడివంటివాడు. సైనికుడు మరో ఆలోచనకు తావివ్వకుండా యుద్ధం చేస్తూనే వుండాలి. విజయం సాధించేందుకే కట్టుబడి వుండాలి. అలాంటి మనస్తత్వం ఆయనది. కట్టుబాటు, క్రమశిక్షణగల ఈ జిల్లా తీరప్రాంత యువకుడు, నేడు జిల్లా రాజకీయాలలో ప్రముఖపాత్ర వహిస్తున్నాడు. దేశం అధినేత నారా చంద్రబాబునాయుడి నుండి ఓ కుగ్రామంలోని కార్యకర్త వరకూ అందరితో తనదైన శైలిలో వ్యవహరించటం ఈయన శైలి. అందుకే ఆచితూచి అంచనాల్నీ బేరీజు వేసుకొని, రాష్ట్ర బాధ్యతల్లో వుండిన ఆయనకు జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించాడు పార్టీ అధినేత. జిల్లాలో ఎంతో మంది సమర్థులున్నారు అయినా ఈయననే ఏరికోరి ఎంపికచేయటం బాబు రాజకీయ భవిష్యదృష్టికి ఉదాహరణ.

వ్యాపారవేత్తగా, రాజకీయ కార్యకర్తగానే కాకుండా రవిచంద్ర[illegible]లో కోణం కూడా ఉంది. అది ఆధ్యాత్మికం. భగవంతునిపై విశ్వాసం మెండు. కొండబిట్రగుం[illegible] స్వామికి ఆయన చేసిన సేవలు అనితరసాధ్యం! ఛైర్మెన్‌గా స్వామిసేవలో తరించాడాయన.

2012 అక్టోబర్ 17వ తేదీ బీద రవిచంద్ర జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టాడు. భవిష్యత్తులో రానున్న అన్ని ఎన్నికల్లోనూ పార్టీని విజయపథంవైపు నడిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రవిచంద్రని జిల్లా తెలుగుదేశంపార్టీ ఆశాకిరణంగా రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు. పార్టీని అన్ని విధాలుగా పటిష్టపరచి, అన్ని రంగాలలో, అన్ని వర్గాలలో అన్ని ప్రాంతాలలో పార్టీ యంత్రాంగాన్ని సుశిక్షితులుగా చేసి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా తనకున్న అనుభవంతో జిల్లాలో విజయకేతనాన్ని ఎగురవేయడానికి సంసిద్ధమౌతున్న రవిచంద్రకు శుభాకాంక్షలు.



# మంత్రి సాధించాడు

## జిల్లాలో రెండు కొత్త రెవెన్యూ డివిజన్‌లు

**పదవిలో వున్నప్పుడే పనితనం చూపాలనే సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా నమ్మి ఆచరించే నాయకుడు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.**

ఆత్మకూరు నియోజకవర్గానికి మంత్రిగా ఆయన తెచ్చినన్ని నిధులు ఈ జిల్లాలోనే ఏ శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న వాళ్ళెవరూ తెచ్చి వుండరు. అంతెందుకు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తన వెంకటగిరి నియోజకవర్గానికే కాదు కదా జిల్లా మొత్తానికి కలిపి కూడా ఇన్ని నిధులు తెచ్చివుండడు.

గతంలో మున్సిపల్ మంత్రిగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరుతో పాటు సూళ్లూరుపేటను కూడా పురపాలక సంఘంగా మార్చుచేయించగలిగారు. అలాగే జిల్లాకు కొత్తగా ఆత్మకూరు, నాయుడుపేటలు కేంద్రంగా రెండు రెవెన్యూ డివిజన్‌లను ఏర్పాటు చేయించారు. రెవెన్యూ మంత్రి రఘువీరారెడ్డిని ఒప్పించి ఆయన ఈ రెండు డివిజన్‌లను సాధించారు. ఇప్పటివరకు జిల్లాలో నెల్లూరు, కావలి, గూడూరు రెవెన్యూ డివిజన్‌లుగా వున్నాయి. మూడు డివిజన్ కేంద్రాలు కూడా జాతీయ రహదారిపై వుండేవే! జిల్లా చూస్తే తూర్పున బంగాళాఖాతం నుండి పడమర వెలుగొండలదాకా విస్తరించివుంది. సీతారాంపురం మండలంలోవున్న వాళ్లు ఆర్డీవోతో పనిపడితే 110కిలో మీటర్ల దూరం ప్రయాణించి కావలికి రావాల్సి వచ్చేది. అనంతసాగరం మండలంలో రైతులు ఆర్డీవోతో పనుంటే దాదాపు వంద కిలోమీటర్లు ప్రయాణంచేసి నెల్లూరుకు పోవాల్సివచ్చేది. తడ, పెళ్లకూరు మండలాలవాళ్లు ఎంతో వ్యయప్రయాసల కోర్చి గూడూరుకు పోవాలి. ఆత్మకూరు, నాయుడుపేట రెవెన్యూ డివిజన్‌లు వస్తే ఇప్పటిదాకా ఈ అవస్థలుపడుతున్న వారికి ఎంతో ఉపశమనం కలుగుతుంది. మండలాల భౌగోళిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని కొత్తరెవెన్యూ డివిజన్‌లలో దగ్గరగా వున్న మండలాలను కలుపబోతున్నారు. ఆత్మకూరులో త్వరలో ఆర్డీవో కార్యాలయ నిర్మాణం పనులకు మంత్రే శంకుస్థాపన చేయనున్నారు. నాయుడుపేటకు కూడా సీఎం ఆమోదముద్ర పడ్డట్లు తెలుస్తుంది. ఈ రెండు రెవెన్యూ డివిజన్ల ప్రక్రియ కూడా ఒకేసారి ఆరంభమయ్యే అవకాశాలున్నాయి. ఈ రెండు రెవెన్యూ డివిజన్‌లతో దాదాపు 20మండలాల ప్రజలకు మంచి జరగబోతుంది. అలాగే నెల్లూరుఅర్బన్ మండలాన్ని కూడా ఏర్పాటు చేయనుండడంతో రూరల్ తహశీల్దార్ కార్యాలయంపై ఒత్తిడి తగ్గడంతో పాటు నగర ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశాలున్నాయి.. శుభం!



# కమలం కుర్చీ.. సురేంద్రకే

**పిట్ట పోరు, పిట్ట పోరు పిల్లి తీర్చిన చందంగా ముగిసింది బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఎంపిక!**

బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ నెల్లూరు పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ప్రస్తుత అధ్యక్షుడు కర్నాటి ఆంజనేయరెడ్డితో పాటు మిడతల రమేష్ కూడా అధ్యక్షపదవికి పోటీపడ్డారు. ఇద్దరిలో ఎవరూ వెనక్కు తగ్గలేదు. ఈ దశలో అధ్యక్ష పదవి కోసం ఎన్నిక కూడా తప్పదనుకున్నారు. ఇరువురిని ఒప్పించడంలో నాయకులు విఫలమయ్యారు. ఈ దశలో మధ్యేమార్గంగా పి.సురేంద్రరెడ్డి పేరును తెరమీదకు తెచ్చారు. దీంతో కర్నాటి, మిడతల పోటీ నుండి పక్కకు తప్పుకోగా సురేంద్రరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందుకూరుపేట మండలం లేబూరుకు చెందిన సురేంద్రరెడ్డి గతంలోనూ 2006-09 మధ్య పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసారు. అంతకుముందు పార్టీ కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి వున్నారు. 1987లో బీజెవైఎం జిల్లా కార్యదర్శిగా పనిచేసారు. 1992లో బీజేపీ నగర ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా పని చేసారు. 2009 నుండి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడిగా వుంటున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సురేంద్రరెడ్డికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, ఆ పార్టీ పరిశీలకులు నారాయణ స్వామినాయుడు, భానుప్రకాశ్‌రెడ్డి, సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, కందుకూరి సత్యనారాయణ, మండ్ల ఈశ్వరయ్య, భాస్కర్‌గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



● నాయుడుపేట - తిరుపతి

# ఆ రోడ్డుకు మంచికాలం

భారతదేశంలో ఎవరైనా సరే ఒక్కసారైనా వెళ్లి దర్శించుకుని రావాలనుకునేంతటి పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం. తిరుపతికి వెళ్లడానికి ఎన్నో మార్గాలున్నా మన రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు మొదలుకొని కోస్తా జిల్లాల భక్తు లందరికీ ప్రధానమార్గం నెల్లూరు మీదుగా నాయుడుపేట, శ్రీకాళహస్తి, రేణిగుంట రహదారే! రాష్ట్రంలోని ప్రతి ఆర్టీసీ డిపో నుండి తిరుపతికి బస్సు వుంటుంది. అత్యధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులు తిరుపతికి నడిచేది నెల్లూరు, నాయుడుపేట, రేణిగుంటల మీదుగానే!

శ్రీకాకుళం నుండి నాయుడుపేట వరకు జాతీయ రహదారి నాలుగులైన్లుగా వుంది. కాని నాయుడుపేట - తిరుపతి రహదారి మాత్రం డబుల్‌రోడ్డు. ప్రతి రోజూ కొన్ని వేల (మిగతా 5వ పేజీలో)

అమ్మ ఫర్నిచర్ వారి
అమ్మ ఫర్నిచర్‌మాల్
మినీబైపాస్‌రోడ్డు, నెల్లూరు.
ప్రపంచస్థాయి మోడల్స్
ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్

# ఏకగ్రీవాలకు సహకారం

**పావులు కదుపుతున్న అధికారపార్టీ | పరువు దక్కితే చాలనుకుంటున్న 'దేశం' | పోటీకి తగ్గేది లేదంటున్న వైకాపా**

*సహకార సంఘం ఎన్నికల రాజకీయం జిల్లాలో నానాటికీ వేడెక్కుతుంది. ఓటర్ల నమోదు జరిగేటప్పుడు డబ్బు ఎక్కడ ఖర్చుపెట్టాల్సి వస్తుందోనని దొంగనిద్ర నటించిన వైకాపా నాయకులు ఇప్పుడు మాత్రం ఓటర్ల చేర్పుల్లో అక్రమాలు జరిగాయంటూ అరుస్తున్నారు. జగన్ గాలి వుంది కాబట్టి రూపాయి ఖర్చు పెట్టకపోయినా 99 సొసైటీలకుగాను 75కు పైగా సొసైటీలు మావే అని ధీమాగా వున్న నాయకులు ఇప్పుడు జావగారిపోతున్నట్లు తెలుస్తుంది.*

ఇదిలావుంటే వీలైనన్ని ఎక్కువ సొసైటీలను ఏకగ్రీవం చేయడం ద్వారా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ పదవికి మార్గం సుగమం చేసుకోవాలనే ఆలోచనలో అధికారపార్టీ నాయకులున్నారు. ఇందుకు ప్రభుత్వపరంగా కూడా మంచి బహుమానమే ప్రకటించారు. గతంలో ఏకగ్రీవమైన సొసైటీకి 5వేల రూపాయల నగదు బహుమతి ఇచ్చేవాళ్లు. ఆ మొత్తాన్ని ఏకంగా 2లక్షల రూపాయలకు పెంచేసాడు సహకార శాఖ మంత్రి కాసు కృష్ణారెడ్డి. 5వేల నగదు బహుమతి వున్నప్పుడే జిల్లాలో 99సొసైటీలకుగాను 43సొసైటీలు ఏకగ్రీవమయ్యాయి. అయితే ఆరోజున్న పరిస్థితులు వేరు. వై.యస్. దెబ్బకు రాష్ట్రంలో ప్రతిపక్షంగా వున్న తెలుగుదేశం కకావికలమైంది. అధ్యక్షపదవి విషయంలో ఆ పార్టీ నాయకులు నిటారుగా చేతులు ఎత్తేయగా, కాంగ్రెస్‌లోనే రెండు వర్గాలు పోటీ పడ్డ పరిస్థితి. ఆరోజు మిగిలిన సొసైటీలు ఏకగ్రీవం కాలేదంటే అది కూడా కాంగ్రెస్‌లోని రెండువర్గాలు పోటీపడడం వల్లే. ఆ రోజంటే వై.యస్. హవా ముందు తెలుగుదేశం తేలిపోయింది కాబట్టి 43సొసైటీలు ఏకగ్రీవం కాగలిగాయి. కాని ఇప్పుడు అధికార కాంగ్రెస్‌లో అంత ఊపు లేదు. వైయస్సార్ కాంగ్రెస్ బలంగా వుంది. జిల్లాలోని అన్ని సొసైటీలలో కూడా పోటీకి ఆ పార్టీ సమాయత్తం అవుతుంది. కాంగ్రెస్ మాత్రం ఓట్ల చేర్పులో పైచేయి సాధించింది. తెలుగుదేశంవాళ్లకు బ్యాంకు ఛైర్మన్ కిరీటం మీద ఆశ లేదు. వాళ్లకు కూడా వైకాపా ప్రధాన శత్రువు. కాబట్టి పలు సొసైటీలలో వీరిమధ్య రహస్య ఒప్పందం కుదురనుంది. కాంగ్రెస్, తెలుగుదేశంల మధ్య కుదిరే అవగాహన వల్లే పలు సొసైటీలు ఏకగ్రీవమయ్యే అవకాశాలున్నాయి.

నాణ్యతకు, మన్నికకు నమ్మకమైన చిరునామాగా విరాజిల్లుతున్న
మా సంస్థ అభివృద్ధికి కారకులైన మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు.
మీ... వెన్నపూస మల్లిఖార్జునరెడ్డి
Sri Padmavathi Marbles
H.O: Magunta Layout, Mini Bypass Road, Nellore - 3. Cell : 96180 02727.
B.O: Beside State Bank, Vedayapalem, Nellore - 4. B.O: B.V.Nagar, Mini Bypass Road, Nellore - 3.

PDF Compressor Free Version



# తెలుగుయువత అధ్యక్షుడిగా...

(V వ పేజీ తరువాయి)



ఇక్కడ కూడా ఎక్కడా రవిచంద్ర తగ్గలేదు. తెలుగుదేశం పాలనలో ఏర్పాటుచేసిన పలు పథకాలు కాంగ్రెస్ హయాంలో రద్దయ్యాయంటూ రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలను చేపట్టాడు. డి.యస్.సి నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ దాదాపు నెలరోజుల పాటు విరామం లేకుండా ఉద్యమాన్ని సాగించి ఎట్టకేలకు డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి డి.యస్.సి నోటిఫికేషన్ ప్రకటించేలా చేయగలిగాడు. "యువకెరటాలు" పేరుతో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి మండల స్థాయి, జిల్లా స్థాయి సదస్సులు నిర్వహించి ఎక్కడికక్కడ కమిటీలని ఏర్పాటు చేసుకుని "తెలుగు యువత" చేపట్టే అన్ని ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలలో ప్రతిఒక్కరూ చురుకుగా పాల్గొనేలా తర్ఫీదునిప్పించి ముందుకు నడిపించాడు.

కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసిన యస్.ఇ.జడ్‌లు, లెదర్‌పార్కులు, ఐ.టీ.పార్కుల వంటివాటి వలన రైతులు అనాథలైపోతున్నారంటూ వామపక్షాలు సాగించిన ఉద్యమాలకు మద్దతునిస్తూ తెలుగుయువతను తద్వారా తెలుగుదేశంపార్టీని ఈ పోరాటాలలో భాగస్వామ్యం చేసిన ఘనత రవిచంద్రదే. ముఖ్యంగా ఎ.పి.పి.యస్.సి లోని బ్యాక్‌లాగ్ పోస్టుల కోసం ఎన్నోసార్లు యుద్ధంచేసి సాధించుకుంది కూడా రవిచంద్రే. ఒక యువకుడిగా యువతరానికి ఏది అవసరమో గుర్తించి వారి అవసరాల మేరకు కావలసిన నిర్ణయం తీసుకుని ఏదో ఒక రూపంలో వారి డిమాండ్లని ప్రభుత్వ పెద్దల ముందుంచడంలో తనదైన తరహాలో అందరినీ ఆకర్షించి మంచి ప్రావీణ్యంగల యువనేతగా పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నాడు.

# గూడూరులోనే కెజి టు పిజి

స్వగ్రామం ఇస్కపల్లిలో వున్న వర్గ పోరు, గ్రామ కక్షల ప్రభావం రవిచంద్రపై పడకూడదనే భావంతో ఆయన తండ్రి బీద రఘురామయ్య, తల్లి జయమ్మలు రవిని చిన్ననాటి నుండే గూడూరులోని తన మేనత్త బత్తిన రంగమ్మ, ఆమె భర్త బలరామయ్యల పెంపకంలో వుంచారు. ఆయన విద్యాభ్యాసం మొత్తం కెజి నుండి పి.జి వరకూ వారి సంరక్షణలోనే జరిగింది. ఇంటర్మీడియట్ మాత్రం అల్లూరులోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు.

1976 నుండీ 1989 వరకూ గూడూరులోనే తన జీవనం సాగించినప్పటికీ 1989–94 మధ్య తీరప్రాంతంలో వర్గపోరులో తమ కుటుంబానికి చెందిన బీద ధర్మయ్య, బీద రమణయ్య, బీద మల్లికార్జునరావులపై పోలీసుదాడులు, అక్రమ కేసులు బనాయింపు వంటి సంఘటనలు బీద రవిచంద్రని మళ్ళీ తమ గ్రామంవైపు దృష్టిని సారించేలా చేశాయి. తొలి నుండే బెజవాడ, ఆనం కుటుంబీకులతో బీద వారి కున్న సత్సంబంధాల కారణంగా రవిచంద్ర మనసు రాజకీయాల వైపు మళ్లింది. 1991 నుండి ప్రత్యక్షంగా రాజకీయ వేదిక పై అడుగుపెట్టినా 1989లో తెలుగుదేశం బలపరిచిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి జక్కా వెంకయ్య గెలుపుకోసం రవిచంద్ర పరోక్షంగా ఎంతో కృషి చేశాడు. తాను కాలేజీలో చదువుకునే రోజుల్లో ఏబివిపి ద్వారా విద్యార్థి నాయకుడిగా పనిచేసిన అనుభవం అనతి కాలంలోనే రాజకీయాలలో నుంచి గుర్తింపును తెచ్చుకోవడానికి రవిచంద్రకు బాగా ఉపయోగపడింది. అల్లూరు నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న ప్రతి ఎన్నికలలోనూ బీద కుటుంబీకుల ప్రభావంతో పాటు రవిచంద్ర కృషి కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులపైన స్పష్టంగా కనిపిస్తుంది.

# తీరప్రాంతం కోసం ఒక శాఖ వుండాలి


ప్రపంచవ్యాప్తంగా వున్న లక్షల మైళ్ళ తీరప్రాంతంలో భాగంగా మనదేశంలో కూడా సముద్ర తీరప్రాంతం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని, భారత ప్రభుత్వం తీరప్రాంతాన్ని తీరప్రాంత ప్రజలని సరిగ్గా పట్టించుకోకపోవడంతో మత్స్యకారులకు ఎక్కువగా అన్యాయమే జరుగుతుందని పలు సందర్భాలలో రవిచంద్ర తన ఆవేదనను వ్యక్తం చేశారు.

తీరప్రాంతంలో వున్న వనరులను సక్రమంగా వినియోగించుకుని తద్వారా మత్స్యకారులకు ఇతర తీరప్రాంత కార్మికులకు ఉపయోగపడేలా అనేక ప్రయోజనాత్మక పథకాలను రూపొందించడానికి అవకాశాలు వున్నాయని, మత్స్య పరిశ్రమకోసం కనీసం ఒక శాఖని కూడా మన ఏర్పాటు చేసుకోలేక పోతున్నామని అంటాడాయన. ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చుచేయకుండా సహజసిద్ధమైన వనరుల ద్వారా కోట్లాది రూపాయల ఆదాయాన్ని పొందవచ్చని అలాంటిది మత్స్యకారుల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్యవైఖరి కారణంగా కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ దిశగా చర్యలు చేపట్టడంలేదని వాపోయారు. ప్రపంచంలోని అనేక దేశాలు మత్స్య పరిశ్రమ ద్వారా విశేష లాభాలు గడిస్తుంటే మన గుడ్డి ప్రభుత్వం మాత్రం ఈ రంగాన్ని నాలుగు భాగాలుగా విడగొట్టి సమన్వయలోపంతో అభివృద్ధిని సాధించలేక పోతుందన్నారు.

ఈ రంగంపై దృష్టిసారిస్తే కోట్లాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడటమే కాకుండా భారతదేశానికి ఆర్థికంగా ఎంతో ఉపయోగం కలుగుతుందనే అభిప్రాయాన్ని ఆయన పలు మార్లు వ్యక్తం చేస్తున్నాడు.







PDF Compressor Free Version



# బాబు అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

రికార్డుల్లో కూర్చోబెట్టింది. తరువాత కాలంలో ఎన్నో పదవులను, మంత్రిత్వ శాఖలను అధిరోహించిన చంద్రబాబు 1995లో "లక్ష్మీపార్వతి"ని భూతంగా చూపి "వైశ్రాయ్" కేంద్రంగా మామను గద్దెదించి సెప్టెంబర్ 1న రాష్ట్ర ముఖ్య మంత్రిగా పదవీబాధ్యతలను చేపట్టాడు. 17సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, మంత్రిగా పలుమార్లు పనిచేసిన సమయం, అన్నింటికి మించి ముఖ్య మంత్రికి అల్లుడిగా పరిపాలన వ్యవస్థని అతి దగ్గరగా గమనించిన వ్యక్తిగా ముఖ్య మంత్రి స్థానాన్ని అధిరోహించిన వెంటనే తనదైన శైలిలో పాలనను మొదలుపెట్టాడు. రాష్ట్రం, ప్రజలు ప్రభుత్వం అన్న విధానాన్ని ప్రక్కనపెట్టి తెలుగుదేశం అనే రాజకీయ పార్టీ నడిపే వ్యాపారసంస్థగా ఆంధ్రప్రదేశ్‌ని ఆసంస్థలో పనిచేసే సిబ్బందిగా ప్రభుత్వ అధికారులను, సంస్థ ఖాతాదారులుగా ప్రజలను భావించి తన ఎదుగుదల కోసం వ్యూహారచన చేసుకున్నాడు. 8సంవత్సరాల 8నెలల 13రోజులు ఈ రాష్ట్రానికి తాను రాజుగా వెలిగాడు.

2003 ఏప్రెల్ 9వతేదీ నుండి జూన్ 15వతేదీ వరకు ప్రతిపక్షనేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి చేపట్టిన "ప్రజా ప్రస్థానం" పాదయాత్ర యావత్ భారతదేశ రాజకీయ చరిత్రలోనే పెను సంచలనం సృష్టించి ఎక్కడ చూసినా ప్రజలు ఆ మహా పాదయాత్ర గురించి చర్చించుకుంటూ డా॥వై.యస్‌ని అభినవ గాంధీగా కొలుస్తున్న తరుణంలోనే 2003 అక్టోబర్ 1న చంద్రబాబు తిరుమలకు వెళ్తుండగా ల్యాండ్ మైన్ అమర్చి ఆయన ముఖ్యమంత్రి కుర్చీనే పేల్చేశారు మావోయిస్టులు. ఇక్కడితో ఆయన రాజకీయ పదవీ ప్రస్థానానికి తెర పడింది. 2004లో జరిగిన ఎన్నికలలో కేవలం 47 అసెంబ్లీ, 5 పార్లమెంట్ సీట్లకే ఆయన పార్టీ పరిమితం కావాల్సివచ్చింది. చంద్రబాబు ఎప్పుడూ ప్రజా పోరాటాలు చేసి నాయకుడుకాలేదు. ప్రజల కోసం యాత్రలు చేసి ముఖ్యమంత్రి స్థానాన్ని ఎక్కలేదు. ఆయన పదవిలో కూర్చున్న ప్రతిసారి అదృష్టం కలిసొచ్చి ఆ సీటు ఆయనని వరించిందే తప్ప ప్రజామోదంతో ఆయన ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా తనను తాను రుజువు చేసుకోలేకపోయాడు.

1999లో కూడా ఇతర పార్టీలతో ఆయన పెట్టుకున్న పొత్తు కలిసొచ్చి తెలుగుదేశం విజయం సాధించిందన్నది ఇప్పటికి చాలా మంది రాజకీయ మేధావులు చెప్తున్న మాట. వరుసగా 2004, 2009లలో బాబు పరాజయమే ఇందుకు ఉదాహరణని వాళ్ళ అభిప్రాయం.

డా॥రాజశేఖరరెడ్డి చేసిన ఒక్క పాదయాత్రతో ఆయనలో కలిగించిన మార్పు, ప్రజల కష్టాల పట్ల ఆయనలో కలిగిన అవగాహన, ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తరువాత ప్రారంభించిన ప్రజోపయోగ పథకాలు విజయవంతం కావడానికి "పాదయాత్ర" దోహదపడిన విధానం నేడు బాబు నడకకు మూల అంశాలుగా తెలుగు తమ్ముళ్ళే పేర్కొనడం గమనార్హం.

వై.యస్. మరణించినా ఆయన చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ప్రజలలో ఏ స్థాయిలో శాశ్వత ముద్ర వేసుకున్నాయో గమనించిన "బాబు"కి వై.యస్‌ని మరిపించే ప్రయత్నం చేయాలన్నా ఆయన వారసుడు జగన్‌ని ఎదుర్కోవాలన్నా పాదయాత్ర ఒక్కటే శరణ్యమని భావించినట్లు పార్టీ శ్రేణుల అభిప్రాయం. ఎప్పుడూ ప్రజలతో నేరుగా సంబంధాలు నెరపని బాబుకు ఇప్పుడు ఒక్కసారిగా ప్రజల మధ్యకెళ్ళడంతో వారి సాధకబాధలు ఏమిటో అర్థమౌతున్నాయని, ఇన్నాళ్ళు పార్టీ ఆఫీసులో, ఏ.సి కార్లలో ప్రయాణిస్తూ ఊకదంపుడు ప్రసంగాలు చేస్తుండిన ఆయనకి నిత్యం ప్రజల మధ్య వుండేవాడే నిజమైన నాయకుడన్న సత్యం అర్థమైపోయిందని అంటున్నారు. పదవి కోసం, పరువుకోసం ఎప్పుడూ ప్రజల మధ్య యాత్రలు చేయని బాబు చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రకు ప్రజల నుండి స్పందన వస్తూండడంతో తెలుగుదేశం పార్టీకి కొంత మేరకు ఓట్లశాతం పెరిగిందన్నది ఇప్పుడు సర్వత్రా వినపడుతున్న విషయం. "జగన్ ఆస్తులను ప్రజలకు పంచేస్తా" జగన్ ఇంటిని ఆసుపత్రిగా మార్చేస్తా అని మాట్లాడుతున్న "బాబు" మాటల్ని ప్రజలు పట్టించుకున్నా పట్టించుకోకపోయినా బాబు చేస్తున్న పాదయాత్రతో స్తబ్దుగా వున్న పార్టీలో చలనం వచ్చిందన్నది మాత్రం వాస్తవం.

తెలుగుదేశం పార్టీకి మొదటి నుండే పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు దండిగా వున్నారు. వరుసగా రెండు పర్యాంతరాలు పార్టీ ఓడిపోవడం, నాయకుడు ప్రజలకు దూరంగా వుంటూ పత్రికా ప్రకటనలకే పరిమితంకావడంతో పార్టీ పరిస్థితి అధ్వానంగా మారి కార్యకర్తలు అయోమయంలో పడిపోయిన తరుణంలో "బాబు" పాదయాత్ర పార్టీకి బలమిచ్చే మాత్రలా ఉపయోగపడుతుందనడంలో సందేహంలేదు. వై.యస్.స్ఫూర్తితో ప్రజల వద్దకు నాయకుడనే సంకల్పంతో ఇప్పటికే 100రోజులు పూర్తిచేసిన "బాబు" పాదయాత్రను ఇంకా పొడిగించాలనే పార్టీ నేతల సూచనతో ముందనుకున్న దూరంకన్నా ఈ యాత్ర మరింత ముందుకు సాగబోతుంది. వై.యస్. స్ఫూర్తితో... మారిన మనిషిగా బాబు చేస్తున్న ఈ యాత్రవల్ల టిడిపికి పెరుగుతున్న ఓట్ల శాతంతో నష్టపోయేది కాంగ్రెస్సా లేక వేరే పార్టీలా అన్నది ఎన్నికల తెరపై వేచి చూడాల్సిందే.

## పాదయాత్ర వందరోజుల విజయోత్సవ వేడుక

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు "వస్తున్నా మీ కోసం" అంటూ మొదలుపెట్టిన పాదయాత్ర బుధవారానికి వందరోజులు 1400కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరులో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. నెల్లూరు నర్తకిసెంటర్‌లోని యన్.టి.ఆర్ బొమ్మ వద్ద భారీగా బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ వేడుకలు నిర్వహించిన తెలుగుదేశం నాయకులకు కిలారి వెంకటస్వామినాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నూనె మల్లిఖార్జున యాదవ్, ధర్మవరం సుబ్బారావులు తమ ప్రసంగాలలో పాద యాత్ర చేయడంలో చంద్రబాబు ఒక సరికొత్త రికార్డు నెలకొల్పారని పేర్కొన్నారు.

# ప్రపంచస్థాయిలో పక్షుల పండుగ

## - కేంద్ర పర్యాటకశాఖామంత్రి కొణిదల చిరంజీవి



ఫ్లెమింగో పక్షులను తిలకిస్తున్న చిరంజీవి, పరసా, బి.శ్రీధర్, ఆదాల, ముంగమూరు

ప్రపంచస్థాయిలో ఫ్లెమింగో ఫెస్టివల్‌కు గుర్తింపు తీసుకొస్తామని పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని కేంద్ర పర్యాటక శాఖామంత్రి కొణిదల చిరంజీవి అన్నారు. ప్రథమంగా ఫ్లెమింగో ఫెస్టివల్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ హోదాలో సూళ్ళూరుపేట కేంద్రంగా ప్రారంభమైంది. తడ పున్నమి రెస్టారెంట్‌లో నూతనంగా నిర్మించిన 10అదనపు గదులను, పున్నమి ఆవరణంలో ఏర్పాటుచేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంటుకు సంబంధించి గొలగమూడి మండలం అనికేపల్లి వద్ద నిర్మించే భవన శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో చిరంజీవి మాట్లాడుతూ నెల్లూరునేల తన స్వంత నేలని స్థానికుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు. తన కన్నతల్లి జన్మించిన నేలగా నెల్లూరును పేర్కొన్నారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తన కన్నతల్లికి పురిటిగడ్డ అయిన నెల్లూరు జిల్లాను పర్యాటకరంగ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానన్నారు. పులికాట్ జాలర్లకు జీవనాధారమైన మత్స్యసంపద తగ్గడానికి కారణమైన సముద్రముఖద్వారాల పూడికతీతకు తన ప్రయత్నం చేస్తానన్నారు. మనదేశంలో పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయం 6.5శాతం ఉండగా మనకంటే పాతికరెట్లు చిన్నదైన వియత్నాం వంటి దేశాల్లో 75శాతం ఆదాయం ఉందన్నారు.

ఈ కార్యక్రమానికి సూళ్ళూరుపేట ఎమ్మెల్యే పరసా వెంకటరత్నం అధ్యక్షత వహించారు. రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, వట్టి వసంతకుమార్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఆదాల ప్రభాకరరెడ్డి, టూరిజంశాఖ ప్రత్యేక కార్యదర్శి చందనాఖాన్, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, ఎస్పీ బి.వి.రమణకుమార్, సబ్ కలెక్టర్ నివాస్, గూడూరు డిఎస్పీ సురేష్‌కుమార్, పర్యాటకశాఖ ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎం.సెంథిల్‌కుమార్, జెట్టి వేణుమాధవ్, కళత్తూరు కిరణ్‌కుమార్‌రెడ్డి, చిలకా యుగంధర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# ఆ రోడ్డుకు మంచికాలం

(3వ పేజీ తరువాయి)

వాహనాలు ఈ రహదారి మీద వెళుతుంటాయి. బెంగుళూరుకు కూడా ఇదే ప్రధానమార్గం కాబట్టి వాహనాల తాకిడి ఎక్కువే. ట్రాఫిక్ ఎక్కువ కాబట్టే రాష్ట్రంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరిగే రోడ్లలో ఇది రెండవదిగా రికార్డులకెక్కింది. ఇది వీఐపిల రహదారి కూడా! తిరుమలతో పాటు శ్రీకాళహస్తికి కూడా నిత్యం ఎంతోమంది ప్రముఖులు వస్తుంటారు. రేణిగుంట ఎయిర్‌పోర్టు నుండి తిరుమలకు, కాళహస్తికి ప్రయాణాలు చేస్తుంటారు. ఈ మార్గంలో పలు పరిశ్రమలు కూడా వున్నాయి.

ఈ రహదారి ప్రాధాన్యత దృష్ట్యా కేంద్రప్రభుత్వం దీనిని అభివృద్ధి చేయడానికి సంకల్పించింది. రాష్ట్ర రహదారి వున్న ఈ రోడ్డును జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. ఈ రహదారి విస్తరణ పూర్తయితే శ్రీవారి భక్తులకు ఇక సుఖవంతమైన ప్రయాణమే! హాయిగా వెళ్లి శ్రీవారిని దర్శించుకుని రావచ్చు.




# సర్వ శిక్షా అభియాన్

అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

# రాజీవ్ విద్యామిషన్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా. ఫోన్. 0861-2320096. ఫ్యాక్స్.0861-2306515.

## అభివృద్ధి కార్యక్రమాలు:

- పిల్లలు నడిచి వెళ్లగల దూరంలో ఆవాస ప్రాంత పాఠశాలల ఏర్పాటు.
- నిర్దేశిత దూరంకన్నా ఎక్కువ దూరం నుండి ఆవాస ప్రాంత పాఠశాలలకు హాజరయ్యే పిల్లలకు రవాణాసౌకర్యం/శాటిలైట్ పాఠశాలల ఏర్పాటు.
- అన్ని ఆవాస ప్రాంత పాఠశాలలలో మౌళిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల ఏర్పాటు.
- 8 సంవత్సరముల ఎలిమెంటరీ విద్య అమలుకు ఉన్నత పాఠశాలలకు అదనంగా ఎంపిక చేయబడిన ప్రాథమికోన్నత పాఠశాలలలో 8వతరగతి వరకు బోధన.
- పరీక్షలులేని విద్య అమలులో భాగంగా 8వతరగతి వరకు "నిరంతర సమగ్ర మూల్యాంకన" అన్ని పాఠశాలలలో అమలు.
- విద్యార్థులపై మానసిక, శారీరక హింసలు నిషేధం.
- నూతన సిలబస్, పాఠ్యాంశములపై ఉపాధ్యాయులకు శిక్షణ.
- ప్రత్యేక అవసరాలు గల పిల్లల సేవల కొరకు భవిత పేరుతో 16సహిత విద్యా రిసోర్సు కేంద్రాల ఏర్పాటు, ఉపకరణాల పంపిణీ, ఫిజియోథెరపీ సేవలు.
- గుర్తించబడిన వెనుకబడిన మండలములలో 56 మోడల్ క్లస్టర్ పాఠశాలల కేంద్రములుగా బాలికా సాధికారత కార్యక్రమాలు.
- మత విద్యతో పాటు సాధారణ విద్యను అందిస్తున్న 55మద్రసాలకు చేయూత.
- బడి బయట బాలికల విద్య కొరకు 6నుండి 10వ తరగతి వరకు 10 కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాలు(KGBV)
- బడి మానివేసి తిరిగి బడిలో చేరిన పిల్లలకు కొరకు 11రెసిడన్షియల్/నాన్ రెసిడెన్షియల్ ప్రత్యేక శిక్షణాకేంద్రాలు. జవహర్ బాల ఆరోగ్య రక్ష అమలులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఆరోగ్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు.
- పాఠశాలల సమర్ధ నిర్వహణకు ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ(SMC)ల ఏర్పాటు.
- పాఠశాలల నిర్వహణకు పాఠశాల గ్రాంటు, నిర్వహణగ్రాంటు, ఉపాధ్యాయ గ్రాంటు మరియు కాంపెక్స్ గ్రాంట్లు విడుదల.
- అర్హులైన 1.94లక్షల మంది 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు 2జతల యూనిఫామ్ బట్టల పంపిణీ.
- 131 ప్రాథమికోన్నత పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత విద్య(CAL)



**బి. శ్రీధర్,** ఐ.ఏ.ఎస్
జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మెన్
రాజీవ్ విద్యామిషన్(ఎస్.ఎస్.ఏ)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా

**డాక్టర్ డి. కోదండరామిరెడ్డి**
పి.హెచ్.డి
ప్రాజెక్ట్ అధికారి, రాజీవ్‌విద్యామిషన్(ఎస్.ఎస్.ఏ)
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా




TOLL FREE : 1800 - 425 - 3525

"విద్యాహక్కు చట్టం - బాలల భవితకు పట్టం"

PDF Compressor Free Version



# పార్టీ పురోభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా!



రాజకీయాల్లోకి యువత రావాలి... మన దేశ రాజకీయ చరిత్రను యువతే మార్చాలి అంటూ ప్రతిఒక్క రాజకీయపార్టీ నినదిస్తూనే వుంది. కాని ఏ పార్టీలో కూడా యువతకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదు. తెలుగుదేశంపార్టీలో మాత్రం యువరక్తాన్ని, వారి ఉత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో నెల్లూరుజిల్లా పార్టీ బాధ్యతలను పూర్తిగా యువ నాయకుడైన బీద రవిచంద్రపై మోపారు. ఈ బాధ్యతలను తానెంతవరకు సమర్థవంతంగా నెరవేర్చగలననే విషయమై 'లాయర్' ఆయనతో చర్చించింది.

లాయర్ :- జిల్లా తెలుగుదేశంపార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నెరవేర్చగలననే నమ్మకం మీకుందా?

రవిచంద్ర :- రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు. చేతికి వున్న ఐదువేళ్లు కలిస్తేనే అన్నం ముద్ద నోట్లోకి పోతుంది. పార్టీకి అధ్యక్షుడినయ్యాను కాబట్టి నేనొక్కడినే పనిచేస్తేనే పార్టీ నడవదు. పదవులనేవి పనులను, బాధ్యతలను పంచుకోవడానికే! పార్టీలో ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేసేవాళ్లే! ముఖ్యంగా నాముందు అధ్యక్ష బాధ్యతలు నెరవేర్చిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గారి మార్గదర్శకత్వంలో ఎంతో నేర్చుకున్నాను. సీనియర్ నాయకుల సలహాలు సూచనలు పాటిస్తూ, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ పార్టీని ముందుకు తీసుకెళతాను. ఎన్టీఆర్ కుటుంబసభ్యులతో పాటు మా నాయకులు చంద్రబాబు నాయుడు, బాలకృష్ణలు నన్ను వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నారు.

లాయర్ :- ఓవక్క అధికారకాంగ్రెస్, మరోవక్క వైయస్సార్ కాంగ్రెస్... వీటిని అధిగమించి తెలుగుదేశం రాణించగలదనుకుంటున్నారా?

రవిచంద్ర :- మీరు చెప్పిన ఆ రెండు పార్టీలకు, తెలుగుదేశంకు మధ్య నీడకు నిజానికి మధ్య వున్నంత తేడావుంది. ఈ రాష్ట్రాన్నే కాదు ఈ దేశాన్ని కూడా సర్వనాశనం చేసిపెట్టిన పార్టీ కాంగ్రెస్. ఈ దేశంలో అవినీతికి బలమైన పునాదులు వేసింది కూడా ఆ పార్టీయే. ఈరోజు రాష్ట్రంలో ఎటువంటి పరిపాలన జరుగుతుందో చూస్తున్నాం. ప్రభుత్వం వుందా? లేదా? అన్నట్లుగా వున్నాయి పరిస్థితులు. అశాంతి, అభద్రతా భావం ప్రబలింది. అధికార యంత్రాంగమంతా అధికారపార్టీ సేవలో తరిస్తూ ప్రజల సమస్యలను వదిలేసింది. సర్‌ఛార్జీలు, అధికపన్నుల పేరుతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారు.

ఇక వైయస్సార్ కాంగ్రెస్ చూస్తే సాక్షాత్తూ అవినీతి, అక్రమార్జన కేసుల్లో ఆ పార్టీ అధ్యక్షుడే జైల్లో వున్నాడు. వేలకోట్లు కొల్లగొట్టిన అవినీతి ఘనచరిత్ర వైయస్సార్ కాంగ్రెస్ నాయకులది. మా నాయకుడు చంద్రబాబునాయుడు 9ఏళ్లు ఈ రాష్ట్రాన్ని పరిపాలించాడు. ఎటువంటి అవినీతి ఆరోపణలు లేవు. ప్రజలకు పనులు ఎంతో చక్కగా జరిగాయి. అధికార యంత్రాంగమంతా క్రమశిక్షణతో పనిచేసింది. అధికార దుర్వినియోగం లేదు. శాంతి భద్రతలు ఎంతో భేషుగ్గా వుండినాయి. ప్రపంచ దేశాలు సైతం చంద్రబాబు గారి పరిపాలనను కొనియాడాయి.

కాంగ్రెస్ అవినీతి, అక్రమాల పాలనతో ప్రజలకు విసుగొచ్చింది. ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్నే కోరుకుంటున్నారు.


లాయర్ :- వచ్చే ఎన్నికలలో మీ పార్టీ విజయావకాశాలు ఎలా వుంటాయనుకుంటున్నారు? పదేళ్లు అధికారానికి దూరంగా వున్నారు కాబట్టి కేడర్ దెబ్బతినే అవకాశముందా?

రవిచంద్ర :- మాది కాంగ్రెస్ లాంటి పార్టీ కాదు... కాంగ్రెస్‌కు, మాకు చాలా తేడా వుంది. కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలా చాటాలనే సదాశయంతో మహానాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ మాది. అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా మా పార్టీ కేడర్ ఎక్కడికీ పోదు. ఎందుకంటే ఇక్కడ వుండేవాళ్లంతా ప్రజలకు సేవచేయాలని వచ్చినవాళ్లేగాని, అధికార పదవుల కోసం వచ్చిన వాళ్లు కాదు. మా పార్టీలో ఎక్కడ చూసినా పార్టీ అభిమానులు, నందమూరి అభిమానులు, చంద్రబాబు అభిమానులే కనిపిస్తారు. మావాళ్లు అభిమానానికి దాసోహమంటారేగాని అధికారానికి కాదు.

ఇక పార్టీ విజయావకాశాలు అంటారా.. రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయకత్వంలో పార్టీ గెలుస్తుంది. చంద్రబాబు పాదయాత్రకు రాష్ట్రమంతా విశేషస్పందన కనిపిస్తున్నది. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ అవినీతిని అసహ్యించుకుంటున్నారు. ప్రజలకు ఈరోజు కావాల్సింది చంద్రబాబు వంటి మచ్చలేని సమర్థవంతమైన నాయకుడి పాలనే!

లాయర్ :- జిల్లాలో పార్టీలో ఎన్నో వర్గాలున్నాయి. వీటిని నివారించి పార్టీ పురోభివృద్ధికి ఎంతవరకు పాటుపడగలరు?

రవిచంద్ర :- మా పార్టీలో వర్గవిభేదాలనేవి ఒక ఊహాగానమే. మా పార్టీలో మాదిరిగానే తెలుగుదేశంలో కూడా గ్రూపులు, వర్గాలు వుండి తన్నుకుంటుంటే బాగుండు అని కోరుకుంటున్న కాంగ్రెస్, వైకాపా నాయకుల ప్రచారార్భటమే. మా పార్టీలో వున్నదల్లా చంద్రబాబు వర్గమే. అందరూ ఆయన నాయకత్వంలో పనిచేస్తాం. జిల్లాలో నాకంటే ఎందరో సీనియర్ నాయకులున్నారు. వారితో కలిసి పనిచేస్తూ జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళతాను.




PDF Compressor Free Version



కదంబం

## 'సంక్రాంతి లక్ష్మికి - సుమసౌరభాలు'

కోట సుబ్రహ్మణ్యశాస్త్రి
నెల్లూరు, 9440955644.



❖ సంక్రాంతి లక్ష్మికి-స్వాగతమనరండి
సుమజల్లులర్పించి సౌఖ్యమంద
సంక్రాంతి వైభవ-సంతోషముప్పొంగ
సంక్రాంతికోర్కెల-సేవలంది!

❖ ఉత్తరాయణ పుణ్య-ఉన్నతిగతిచేత
భూమి సూర్యునిచుట్టు-భ్రమణమందె
భూ పరిభ్రమణంబు-భవ్యతనొందగ
కాలప్రభావంబు-కదులుచుండె!

❖ ధాన్యలక్ష్మిగ నిల్చె-ధనధాన్యములతోడ
రంజింప చేయుచు రైతు మనసు
కలల పంట తోడ-క్రాంతిని చూపింది
అసలైనరాజంచు-అన్నదాత!

❖ పచ్చని పైరతో-ఫలితాలనిచ్చుచు
భాగ్యలక్ష్మిగనిల్చె-భారతాన
ధాన్యలక్ష్మిగ మనకు-ధరణిపై యీనాడు
ప్రకృతి లక్ష్మిగ-పరవశించె!

❖ సంక్రాంతి శిరులతో-సాక్షరతాసమితి
అక్షరక్రాంతియై-ఆంధ్రనందు
నిరక్షరాస్యతను-నిర్మూలన చేసి
అవిద్యనంతట-అణచివేయు!

❖ పండుగ సమయాన-ప్రేమభావాలతో
పరలోకమున్న-పెద్దవారి
ఆశీస్సులను పొంది-అలరారగలరని
సంక్రాంతి లక్ష్మిని-సన్నుతింతు!

❖ అరిశెలు నిప్పట్లు-అతిపెద్దగారెలు
జిలేబి, లడ్డులు-జాంగిరీలు
కోవాల, బర్ఫీల-కమ్మగ భోంచేసి
పండుగ గడపండి-పేర్మితోడ!



❖ వైభవలక్ష్మిగ-వివిధకోణాలలో
మీకు దీవనలిచ్చి-మిమ్ముగోరి
సుఖశాంతులివ్వంగ-సంక్రాంతి లక్ష్మిని
క్రాంతినివ్వమంచు-కోరుకొందు!!!

# పెంచిన ఛార్జీలు మంచికే!

గల్పిక

అది అక్బరుద్దీన్ ఓవైసీ వంటి ఐఎస్ఐ మార్క్ లౌకికవాద నాయకులున్న హైదరాబాద్ నగరం. సచివాలయంలోని తన ఛాంబర్‌లో సర్‌ఛార్జీల ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి కూర్చుని ప్రజల మీద వేయాల్సిన కొత్త పన్నుల గురించి తెగ ఆలోచిస్తున్నాడు. అంతలో అక్కడకు పి.ఎస్‌లు ఎస్.ఎస్.రావత్, జవహర్‌రెడ్డి, శ్రీధర్‌లు వచ్చారు. ఏంటి సార్... దీర్ఘంగా ఆలోచిస్తున్నారని ఎస్.ఎస్.రావత్ అడిగాడు. ఏం లేదు రావత్... ప్రజలను బాదడానికి ఇంకా ఏమేం రకాల ఛార్జీలు మిగిలివున్నాయా అని ఆలోచిస్తున్నానని కిరణ్ చెప్పాడు. దానికి జవహర్‌రెడ్డి... మనిషి నిద్రలేచింది మొదలు నిద్ర పోయేదాకా ఎన్నో పనులు చేస్తుంటార్సార్... ఉదాహరణకు నిద్రపోయినా సర్‌ఛార్జి విధిద్దాం, మేలుకున్నా సర్‌ఛార్జ్ వేద్దాం అని చెప్పాడు. భేష్... ఇదేదో బాగుంది.. ఇలా చేస్తే వాళ్లు వీళ్లు అనే తేడా లేకుండా అందరూ పన్నుల పరిధిలోకి వస్తారు. ఇకపోతే మన పరిపాలన గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు అని కిరణ్ ప్రశ్నించాడు. అప్పుడు శ్రీధర్... అబ్బబ్బ... మీ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వినడానికి మీ రెండు చెవులు చాలవు సార్. ఆ కాలంలో శ్రీరామచంద్రుడు... ఆ తర్వాత అశోకుడు... వాళ్ల తర్వాత మీరేనన్నట్లు చెప్పుకుంటున్నార్సార్. ప్రజలు మీ ఫోటోలు పెట్టుకుని పూజిస్తున్నారు అని చెప్పాడు. ఆ మాటలతో కిరణ్‌కుమార్‌రెడ్డి ఛాతి ఆరుఅంగుళాలు పెరిగింది. ప్రజలు తన గురించి ఎంత గొప్పగా చెప్పుకుంటున్నారో తెలుసుకోవాలనే ఉబలాటం ఆయనలో పెరిగింది. అదే విషయాన్ని వారితో వ్యక్తపరిచాడు. అది విన్న రావత్... సార్, మనం ఈ గెటప్‌లోనే వెళితే ప్రజలు మనల్ని గుర్తుపడతారు. మన ముందు నిజాలు మాట్లాడరు. కాబట్టి మారు వేషంలో వెళదాం. శ్రీకృష్ణదేవరాయులు కూడా ఇలాగే చేసేవాడట అని చెప్పాడు. దానికి కిరణ్... మనకు స్ఫూర్తి శ్రీకృష్ణదేవరాయలే కాబట్టి అయన గెటప్‌లోనే వెళదామన్నాడు. దానికి శ్రీధర్... సార్, అసలే ఊర్లలో కుక్కల బెడద ఎక్కువగా వుంది. ఆసుపత్రుల్లో రాబిస్ వ్యాక్సిన్‌లు కూడా లేవట. ఆ గెటప్‌ను చూస్తే పగటి వేషగాళ్లమనుకుంటారు. దానికంటే కూడా సూటు, బూటు, నెత్తిమీద హ్యాటుతో డిటెక్టివ్‌ల మాదిరిగా పోదాం. దర్జాగా వుంటుంది. కుక్కలు వెంట పడవు. ఎవరూ గుర్తుపట్టరు అని చెప్పాడు. దాంతో అందరూ 'వైట్‌వరల్డ్' వాషింగ్‌సెంటర్ వద్దకు పోయి అద్దెకు కోట్లు తెచ్చుకుని డిటెక్టివ్‌లు మాదిరిగా తయారయ్యారు. తన గురించి తన పార్టీ వాళ్లేమనుకుంటున్నారో ముందుగా తెలుసుకోవాలని గాంధీభవన్‌కు వెళ్లాడు. అక్కడ పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, వట్టి వసంతకుమార్, దానం నాగేందర్ వున్నారు. వాళ్లు వీళ్లను గుర్తించలేదు. అక్కడ బొత్స వుండి... రామనారాయణ... మన ముఖ్యమంత్రి మహానుభావుడయ్యా.. సాగరమధనం జరిగినప్పుడు వచ్చిన విషాన్నంతా శివుడు మింగి, అమృతాన్ని దేవతలకు పంచినట్లుగా, మన కిరణ్ ప్రజల శాపనార్థాలను తాను భరిస్తూ మనమీదకు ఎటువంటి అపవాదులు రాకుండా చేస్తున్నాడు. వాస్తవంగా రాష్ట్రంలో ఇన్ని రకాల పన్నులు, సర్‌ఛార్జీలు వేసినప్పుడు ప్రజలు ప్రభుత్వంలో వున్న వారందరినీ తిట్టాలి, కాని ఈరోజు కిరణ్‌ను తప్పితే జనం ఇంకెవరినీ తిట్టడం లేదు... ఎంతైనా కిరణ్ గొప్పనాయకుడు అని అన్నాడు. అదంతా వింటున్న కిరణ్‌కు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. మనసులోనే 'థ్యాంక్స్ బొత్స' అని చెప్పుకుని అక్కడనుండి సీపీఎం కార్యాలయానికి వెళ్లాడు. అక్కడ కార్ల్‌మార్క్స్, మావో, చేగువేరా వంటి విప్లవ పోరాటయోధుల ఫోటో పక్కన కిరణ్ ఫోటో వుంది. అప్పుడే అక్కడకు ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి వచ్చి... ఇదేంటి సార్, మన నాయకుల ఫోటోల పక్కన కిరణ్ ఫోటో పెట్టారు. కొంపతీసి ఆయన కూడా మన పార్టీలో చేరుతున్నాడా ఏంటి? అని ప్రశ్నించాడు. దానికి బి.వి.రాఘవులు... అదేం కాదు. ఈ మధ్యంతా మనం ఏ పనీలేక కరెంట్ ఛార్జీలు ఎప్పుడు పెంచుతారా... ఉద్యమాలు ఎప్పుడు చేద్దామా అని ఎదురుచూసాం. అలాంటి సదావకాశాన్ని కిరణ్ మనకు కల్పించబోతున్నాడు. ఆయన కరెంట్ ఛార్జీలు పెంచబోతున్నాడు. మనకు నాలుగైదు నెలలపాటు ఉద్యమాలే. తీరిక అనేదే వుండదు. అందుకే కిరణ్ ఫోటో పెట్టించానన్నాడు. అది విన్న జూలకంటి... అలాగయితే అక్కడ చంద్రబాబు ఫోటో కూడా పెట్టాలన్నాడు. అయ్యో పొరపాటు జరిగిందే... ఆ సంగతే మరచిపోయాను అంటూ రాఘవులు నాలిక్కరుచుకున్నాడు. వెంటనే బాబు ఫోటో పెట్టిస్తాను అని చెప్పాడు. కిరణ్ అక్కడ నుండి సంతోషంగా బయల్దేరాడు. నేరుగా సీపీఐ కార్యాలయం వద్దకు చేరుకున్నాడు. నారాయణ కట్టెలపొయ్యి మీద నాటు కోడిని కాలుస్తున్నాడు. అప్పుడే అక్కడకు గుండా నర్లేష్ వచ్చి... ఏంటి నారాయణన్నా... ఈ కట్టెల మంటలో కోడిని కాలుస్తున్నారని అడిగాడు. దానికాయన... అంతా మన కిరణ్ దయ. గ్యాస్ సిలిండర్‌ల కొరత కాబట్టి గ్యాస్‌పొయ్యి వాడలేము. కరెంట్ పొయ్యి మీద ఒక కోడిని కాల్చాలంటే పదికోళ్లు కొన్నంత ఖర్చవుతుంది. కాబట్టి కట్టెలపొయ్యిలే బెటర్. అసలు కట్టెల పొయ్యి మీద కాలిస్తేనే చికెన్ భలే టేస్ట్‌గా వుంటుంది. అంతా కిరణ్ చలువ అని చెప్పాడు. కిరణ్‌బ్యాచ్ అక్కడ నుండి కదిలి అంబర్‌పేట మీదుగా పోసాగింది. అక్కడ ఓ షాపు ముందు అందరూ పక్కన ఆగి ఆ షాపు బోర్డువైపు చూసారు. 'కిరణ్ పాత ఇనుపసామానుల దుకాణం' అని వ్రాసి వుంది. ఆ పేరు పక్కన కిరణ్‌కుమార్‌రెడ్డి ఫోటో కూడా వుంది. కిరణ్ బృందం ఆ దుకాణంలోకి వెళ్లింది. అక్కడచూస్తే పాత కరెంట్ మీటర్లు లక్షల సంఖ్యలో గుట్టపోసి వున్నారు. కిరణ్ ఆ దుకాణ యజమాని వద్దకెళ్లి మీ షాపుకు సీఎం పేరు పెట్టారెందుకు అని అడిగాడు. దానికాయన... మా బ్రతుకులకు వెలుగు దీపం ఆయనేనయ్యా... గతంలో వై.యస్. వున్నప్పుడు మా వ్యాపారం అంతగా వుండేది కాదు. కిరణ్ వచ్చాకే మా వ్యాపారం మూడు కరెంట్ మీటర్లు, ఆరు ఇండస్ట్రీస్ మోటార్లు అన్నట్లుగా సాగుతుంది. కిరణ్ హయాంలో పెరిగిన కరెంట్‌ఛార్జీలు కట్టలేక జనం కరెంట్ మీటర్లను పీకేసి ఇనుప తుక్కు క్రింద మాకు అమ్మేస్తున్నారు. అలాగే ఇండస్ట్రియలిస్టులు కూడా పరిశ్రమలను మూతేసి మిషనరీని తూకం క్రింద మాకమ్ముతున్నారు. కాబట్టి మా వ్యాపారం జోరుగా వుంది. అంతా ఆయన దయ అంటూ కిరణ్ ఫోటోవైపు తిరిగి దండంపెట్టాడు. అప్పుడు కిరణ్ తన పి.యస్.లతో చూసారా... మన విధానాలు ఎంతమందికి మేలు చేస్తున్నాయో... ఇలాంటి వాళ్లు ఇంకా బాగుపడాలి... ఆర్థికంగా లాభపడాలి... అందుకే మరోసారి కరెంట్ ఛార్జీలు పెంచాలనుకుంటున్నాను అని చెప్పి ఆరోజుకు వెనుదిరిగాడు.

## 16 నుండి ఆంధ్ర మహాభారత ఉపన్యాసాలు

నగరంలోని రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరంలో నెల్లూరు పద్య కళాపరిషత్ ఆధ్వర్యంలో జనవరి నెల 16,17,18తేదీలలో ఆంధ్ర మహాభారత ఉపన్యాసాలు నిర్వహిస్తున్నారు. 16వతేదీ బుధవారం సాయంత్రం 6.30గంటలకు జరిగే సభా కార్యక్రమానికి సభాధ్యక్షులుగా యస్ఆర్‌కెస్కూలు అధినేత గురుబ్రహ్మ, పి.కృష్ణమూర్తి వ్యవహరిస్తారు. ముఖ్యఅతిథిగా శ్రీకామాక్షి కమర్షియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధినేత చెరుకుపల్లి తిరిపాల్‌రెడ్డి పాల్గొంటారు. ఈ సందర్భంగా చీమకుర్తి వెంకటేశ్వరరావు రచించిన తెలుగుతోట గ్రంథాన్ని మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి ఆవిష్కరిస్తారు. భీష్మపర్వము ప్రథమాశ్వాసమును గురించి మల్లాప్రగడ ఉపన్యాసిస్తారు.

17వతేదీ గురువారం సాయంత్రం 6.30గం॥లకు జరిగే సభా కార్యక్రమానికి 'లాయర్' పత్రిక అధినేత తుంగా శివప్రభాత్‌రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ముఖ్య అతిథిగా మురళీకృష్ణ70 యం.డి. వీరిశెట్టి హజరత్‌బాబు పాల్గొంటారు. డాక్టర్ మల్లెల గురవయ్యకు కవి సన్మానం జరుగుతుంది. భీష్మపర్వము ద్వితీయ శ్వాసముపై మల్లాప్రగడ సత్యనారాయణమూర్తి ఉపన్యసిస్తారు.

18వతేదీ శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు జరిగే సభా కార్యక్రమానికి మాదరన్ స్కూలు అధినేత వాకాటి విజయకుమార్‌రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ముఖ్య అతిథిగా వియస్ఆర్ పబ్లిక్‌స్కూలు అధినేత వేగూరు శ్రీనివాసులురెడ్డి పాల్గొంటారు. భీష్మపర్వము తృతీయాశ్వాసముపై మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి ఉపన్యసిస్తారు. ఈ మూడు రోజులు సభా ప్రారంభానికి ముందు సుప్రసిద్ధ రంగస్థల కళాకారుల పద్య పఠనం ఉంటుంది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పద్యకళాపరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్రప్రసాద్ కోరుతున్నారు.

## నెల్లూరీయుల అభిమానం అపురూపం

### సినీనటుడు సుమన్



సుమన్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

జీవితాంతం నెల్లూరీయుల అభిమానం, ఆశీస్సులు కోరుకుంటానని, తన సినీజీవితానికి పునాదులు వేసింది నెల్లూరేనని సినీనటుడు సుమన్ అన్నారు. 6వతేదీ ఆదివారం విఆర్‌సి మైదానంలో నెల్లూరు సిటీ అండ్ రూరల్ ఫోటో వీడియోగ్రాఫర్స్, మిక్సింగ్ యూనిట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మ్యూజికల్ ఈవెంట్‌ను ఆయన జ్యోతిప్రకాశం గావించి ప్రారంభించారు.

సింహపురీయులను ఉత్తేజపరచిన మెగా ఈవెంట్స్ పాడుతాతీయగా ఆర్కెస్ట్రా వారి మెగా మ్యూజికల్ ఈవెంట్స్ సింహపురీయులను ఉత్తేజపరచింది. గాయని గీతా మాధురి ఆలపించిన సినీగీతాలు మైమరపించాయి. గాయకులు భాస్కర్, జాయ్, సుమన్ తదితరులు తమ గీతాలతో సభికులను ఉర్రూతలూగించారు. గుండు హనుమంతరావు, జన్ని, గీతాసింగ్, శైలజ, దోర్నాల హరిబాబులు చేసిన హాస్యవల్లరి కార్యక్రమాలు కడుపుబ్బా నవ్వించాయి. పేరడి గారడి కింగ్ గురుస్వామి ఆలపించిన పేరడి గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ ఫోటో స్టూడియో అధినేతలను, అసోసియేషన్ గౌరవసలహాదారుడు మోహన్‌రాజు, అధ్యక్షుడు హరనాథ్‌రెడ్డి తదితరులను పూలమాలలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(ఎ.ఆర్) నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి యాంకర్‌గా సినీ నటి పద్మిని వ్యవహరించారు.

# లాయర్

**ప్రత్యేకం**



## ఎగిసే యువకెరటం.. మెరిసే ఆశాకిరణం...

# రవిచంద్ర



**యువత రాజకీయాల్లోకి రావాలన్న నేటి నినాదానికి నిలువెత్తు సాక్ష్యం బీద రవిచంద్ర. 20యేళ్ల క్రితమే తన 20యేళ్ల ప్రాయంలో అటు వ్యాపార రంగంలోనూ ఇటు రాజకీయ రంగంలోనూ ఒకేసారి అడుగుపెట్టి రెండింటికీ సమపాళ్లలో న్యాయం చేస్తూ ప్రతిభావంతమైన వ్యాపారవేత్తగా, సమర్థవంతమైన రాజకీయ నేతగా తనను తాను రుజువు చేసుకుంటున్న మేధావి రవి.**

కాలేజీలో చదివేరోజుల్నుండే రాజకీయాలపట్ల ఆకర్షితుడై ముఖ్యంగా తెలుగుదేశంపార్టీ విధానాలకు ముగ్ధుడై 1991లో రాజకీయ అరంగేట్రం చేశాడు. తెలుగుయువత జిల్లా పార్టీ సభ్యుడిగా తెలుగుదేశంపార్టీలో మూడేళ్లపాటు కొనసాగి 1995 ప్రాంతంలో అల్లూరు మండల కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టాడు. చేసే ప్రతి పనిలోనూ నిబద్ధతతో పాటు నాణ్యత వుండాలనే తత్వం రవిచంద్రది. అటు వ్యాపారవేత్తగా బీద మస్తాన్‌రావుతో కలిసి బి.యం.ఆర్. హేచరీస్‌లోనూ, బి.యం.ఆర్ ఆక్వాలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ మంచి లాభాలను రాబట్టడానికి ఏ స్థాయిలో కృషి చేసేవాడో అంతే స్థాయిలో నాయకుడిగా తనకి తాను ప్రజల మనసులో మంచిస్థానాన్ని పొందడానికి శ్రమపడేవాడు. ఎప్పుడూ ప్రజలకి అందుబాటులో వుండేవాడే నిజమైన నాయకుడన్న సిద్ధాంతాన్ని నమ్మేవాడు.

రవిచంద్ర పనితీరును గుర్తించిన పార్టీ అధిష్ఠానం 2000 సంవత్సరంలో పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా ప్రమోట్‌చేసి 2001లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికలలో ఛైర్మన్‌గిరి కోసం రవిని బరిలోకి దించారు. అప్పట్లో జరిగిన అనూహ్య పరిణామాల వల్ల ఆయన ఛైర్మన్ కాలేక జడ్పీటీసిగానే తన బాధ్యతలను పరిపూర్ణంగా నిర్వహించి మరోసారి పార్టీ అభినందనలను అందుకున్నాడు.

అనాడు తెలుగుదేశంపార్టీలో మంత్రిగా పనిచేసిన ఆదాల ప్రభాకర్‌రెడ్డికి చేయూతనందిస్తూ అల్లూరు నియోజకవర్గంలోని ప్రజల అవసరాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించాడు రవిచంద్ర. 2004లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ప్రజలకు ఎప్పుడూ దూరంకాకుండా నిత్యం తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో వుండేలా అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసి ప్రతిపక్ష హోదాలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని పోరాటాలలోనూ తాను ముందుండేవాడు. 2007-08 కాలంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా (ఆర్గనైజింగ్ సెక్రటరి), కడపజిల్లా ఇన్‌ఛార్జిగా కూడా తన విధులను నిర్వర్తించాడు. పార్టీలో అత్యంత ప్రాధాన్యత కలిగిన తెలుగుయువత రాష్ట్ర విభాగానికి అనూహ్యంగా అధ్యక్షుడై 2008 నుండి

(మిగతా 11వ పేజీలో)


## ప్రగతి సాధకుడికి శుభాకాంక్షలు



పార్టీ ప్రగతే తమ విధిగా, ప్రజాశ్రేయస్సే పరమావధిగా
జనం మెచ్చిన నాయకుడిగా కీర్తింపబడుతున్న
మా **రవిచంద్ర**కు



**జన్మదిన** (జనవరి 11) మరియు
**సంక్రాంతి శుభాకాంక్షలు.**

srikaram
INFRATECH PVT. LIMITED

**SHUBHADHI**
*an auspicious begining*



Project : Thaiyur, Keelambakam@OMR
Chennai, Cell : 99599 00992 e-mail : srikaraminfratech@gmail.com



# అభివృద్ధి పథంలో నెల్లూరు నగరపాలక సంస్థ







**కార్పొరేషన్ సాధారణ నిధుల నుండి :**
- రూ. 17.58 కోట్లతో రహదారుల నిర్మాణం
- రూ. 5.97 కోట్లతో డ్రైన్ల నిర్మాణం
- రూ. 135 లక్షలతో పైపులైన్ల నిర్మాణం
- రూ. 11.00కోట్లతో సిసి రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణం
- రూ. 11.45 కోట్లతో రోడ్లు మరియు డ్రైన్ల పనులు జరుగుచున్నవి
- రూ.28.00లక్షలతో గవర్నమెంట్ హాస్పిటల్ నుండి కరెంట్ ఆఫీస్ సెంటర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడమైనది
- రూ.19.00 లక్షలతో గాంధీనగర్ రిజర్వాయర్ నుండి ఆటోనగర్ వరకు పైపులైను వేయడం జరిగింది

**12వ ఆర్థిక సంఘ నిధులతో :**
- రూ. 996.00 లక్షలతో పనులు పూర్తి చేయడం జరిగింది

**13వ ఆర్థికసంఘ నిధులతో :**

2010-11 సంవత్సరమునకు చేపట్టిన పనులు :
- మురికి కాలువల నిర్మాణమునకు రూ.179.80 లక్షలు
- మంచినీటి సరఫరా పైపులైన్లు వేయుటకు రూ. 66.00లక్షలు
- క్రొత్త మోటార్లు కొనుగోలు చేయుటకు రూ.58.00 లక్షలు
- సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు రూ.35.00లక్షలు

**2011-12 సంవత్సరమునకు చేపట్టిన పనులు :**
- మురికి కాలువల నిర్మాణమునకు రూ.108.05 లక్షలు
- మంచినీటి సరఫరా పైపులైన్లు వేయుటకు 255.50 లక్షలు
- క్రొత్త మోటార్లు కొనుగోలు చేయుటకు రూ.61.50 లక్షలు
- సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు రూ. 54.00 లక్షలు
- జనరేటర్ కొనుగోలు చేయుటకు రూ. 30.00 లక్షలు

**2012 - 13 సంవత్సరమునకు చేపట్టిన పనులు :**
- మురికి కాలువల నిర్మాణమునకు రూ. 395.00 లక్షలు
- మంచినీటి సరఫరా పైపులైన్లు వేయుటకు రూ. 202.17 లక్షలు
- క్రొత్త మోటార్లు కొనుగోలు చేయుటకు రూ. 10.00 లక్షలు
- సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు రూ. 77.00 లక్షలు
- జనరేటర్ కొనుగోలు చేయుటకు రూ. 72.00 లక్షలు
- కార్పొరేషన్ ఆఫీసు నూతన భవన నిర్మాణం రూ. 1000 లక్షలు
- జాతీయ రహదారితో నెల్లూరు నగరమును అనుసంధానము చేయు రింగురోడ్డు నిర్మాణానికి రూ. 1847.56 లక్షలతో 8 పనులు చేపట్టి, 5 పనులు పూర్తి చేయుట జరిగినది. 3 పనులు జరుగుచున్నవి
- రూ. 120.00 లక్షలతో డైకస్‌రోడ్డులోని చేపల మార్కెట్ ఆధునీకరణ చేయడం జరిగినది
- నెల్లూరులో నీలం తుఫాను వలన దెబ్బతిన్న రోడ్లు, డ్రైన్లు మరియు పైపులైను పునఃనిర్మాణం చేయుటకు రూ.619.00 లక్షలతో పనులు పూర్తి చేయుట జరిగింది

**ఎ.యస్.పి. గ్రాంట్ 10 - 11 :**
- 185 లక్షలతో 625కె.వి.ఎ. జనరేటర్లను, హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేయడం మరియు ట్యాంకర్స్ ద్వారా మంచినీరు సరఫరా చేయుటకు

**షాపింగ్ కాంప్లెక్సులు :**
- రూ. 55.00 లక్షలతో డైకస్‌రోడ్డులోని చేపలమార్కెట్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయడం జరిగినది
- రూ. 55.00 లక్షలతో వి.సి. మార్కెట్, చిన్నబజార్ మొదటి అంతస్తు నిర్మాణం పూర్తి చేయడం జరిగినది
- రూ. 13.50 లక్షలతో వెంగళరావ్ నగర్‌లో షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయడం జరిగినది
- రూ. 27.00 లక్షలతో స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరిగినది.

## అభివృద్ధి కార్యక్రమాలు

**సిటిజన్ రిసోర్స్ సెంటర్స్:**
- రూ. 35.00 లక్షలతో వెంగళరావునగర్, రిత్విక్ లే-అవుట్, ముత్యాలపాళెం, బంగళాతోట నందు సిటిజన్ రిసోర్స్ సెంటర్స్ నిర్మాణము పూర్తి చేయడం జరిగినది

**మునిసిపల్ రిజర్వు స్థలములకు ప్రహరీగోడ నిర్మాణము :**
- రూ. 25.00లక్షలతో గాంధీనగర్, అబిత్సనగర్ మరియు వెంగళరావునగర్ నందు పనులు జరుగుతున్నవి
- రూ. 25.00లక్షలతో ముత్యాలపాళెం, లెక్చరర్స్ కాలనీ, రుత్విక్ లే-అవుట్‌లనందు పనులు జరుగుచున్నవి
- నగరంలో గత సంవత్సరమున కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైన్లు పునఃనిర్మించుటకు రూ.100.00 లక్షలతో పనులు త్వరలో ప్రారంభించుట జరుగుతుంది

**మెయింటనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ రోడ్స్ నిధుల ద్వారా రూ. 1454.60 లక్షలతో క్రింది పనులు చేపట్టి పూర్తి చేయుట జరిగింది :**
- రూ.350.00 లక్షలతో రైల్వేస్టేషన్ నుండి సిపివొ ఆఫీసు వరకు సిమెంటురోడ్డు, డ్రైను, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుట
- రూ. 205.00 లక్షలతో కృష్ణపట్నం రోడ్డు నుండి రాజాపాళెం రోడ్డు వరకు ఎల్‌ఐసి కాలనీ మీదుగా బిటి రోడ్డు నిర్మించుట
- రూ. 79.00 లక్షలతో ఎన్‌హెచ్-5 నుండి రాజుపాళెం రోడ్డు వరకు సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 40.00 లక్షలతో బిటి రోడ్డు నుండి వేదాయపాళెం రైల్వేస్టేషన్ వరకు సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 178.00 లక్షలతో స్టోన్‌హౌస్‌పేట మెయిన్‌రోడ్డుకు సి.సి. రోడ్డు నిర్మించుట
- రూ. 154.00 లక్షలతో మినీబైపాస్‌రోడ్డు నుండి ముత్యాలపాళెం రోడ్డుకు సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 85.00 లక్షలతో మినీబైపాస్‌రోడ్డు నుండి బ్యాంక్‌కాలనీ రోడ్డుకు బిటి రోడ్డు నిర్మాణం
- రూ. 90.00 లక్షలతో ఎన్‌టిఆర్ నగర్ మెయిన్‌రోడ్డుకు సి.సి.రోడ్డు మరియు డ్రైను నిర్మాణం
- రూ. 94.00 లక్షలతో మాగుంట లేఅవుట్ బ్రిడ్జి నుండి అరవిందనగర్ రైల్వేరోడ్డు కల్వర్టు వరకు బిటి రోడ్డు
- రూ. 15.06 లక్షలతో రాజీవ్‌గాంధీ కాలవకట్ట మరియు సర్వేపల్లి కాలవకట్ట వద్ద సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 14.00 లక్షలతో హరనాథపురంలో సి.సి రింగురోడ్డు నిర్మాణం
- రూ. 40.00లక్షలతో మినీబైపాస్‌రోడ్డు నుండి కెవిఆర్ స్కూలు వరకు బర్మాషెల్ ఆసుపత్రి మీదుగా సిసి రోడ్డు నిర్మించుట
- రూ. 14.50 లక్షలతో రాంజీనగర్ 8వ వీధిలో సి.సి.రోడ్డు నిర్మించుట
- రూ. 60.00 లక్షలతో మినీబైపాస్ రోడ్డు నుండి మాగుంట లే-అవుట్‌లో బిటి రోడ్డు నిర్మించుట
- రూ. 35.50 లక్షలతో శ్రీవారి అపార్ట్‌మెంట్స్ వద్ద రిజర్వు స్థలంను అభివృద్ధి పరచుట

**ఎ.సి.డి.పి :**
- రూ. 99.82 లక్షలతో 27 పనులు పూర్తి చేయడం జరిగినవి

**ఎంపి ల్యాడ్స్:**
- రూ. 16.00 లక్షలతో రిత్విక్ లే-అవుట్ నందు సి.సి.రోడ్డు వేయడం జరిగినది

**జంక్షన్ అభివృద్ధి చేయుట:**
- రూ. 18.00 లక్షలతో పొదలకూరురోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి కూడలి వద్ద
- రూ. 31.00 లక్షలతో కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేయుట
- రూ. 10.50 లక్షలతో వేదాయపాళెం సెంటర్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేయుట

**ఎన్.ఎఫ్.డి.బి ఫండ్స్ సహాయంతో :**

భారతదేశంలో మొట్టమొదటిసారిగా...
- ఆధునిక చేపల మార్కెట్ నిర్మాణం రూ.120.00 లక్షలతో డైకస్‌రోడ్డులో నిర్మించడం జరిగినది
- నెల్లూరు మైపాడురోడ్డు నందు రెండవ చేపల మార్కెట్ రూ.100.00లక్షలతో నిర్మాణం చేపట్టడం జరుగుతుంది
- డైకస్‌రోడ్డులోని చేపల మార్కెట్‌లో మొదటి అంతస్తు నిర్మాణం మరియు హోల్‌సేల్ ప్లాట్‌ఫారమ్స్ రూ.70.00 లక్షలతో నిర్మాణం



**డా॥ టి.యస్.ఆర్.ఆంజనేయులు**
కమీషనర్

## నగరపాలక సంస్థ, నెల్లూరు

# కల్యాణ వైభవం!



నెల్లూరు వాస్తవ్యులు పుత్తేటి వివేకానంద - ఇందిరల కుమార్తె ప్రసూన - మురళీకృష్ణ ల వివాహం జనవరి 6వ తేదీ నెల్లూరు దర్గామిట్టలోని వాయుగుండ్ల బ్రహ్మయ్య కల్యాణ మండపం నందు వైభవంగా జరిగింది. నూతనవధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.



శ్రీ రాజరాజేశ్వరి పేపర్ ఎంపోరియం అధినేత చిట్లూరు వీరవెంకట రాజేశ్వరరావు - రాజ్యలక్ష్మీల కుమారుడు వీరవెంకట శివతేజ - వెంకట రమ్యలక్ష్మీకుమారిల కల్యాణం ఈ నెల 6వ తేదీ వింజమూరులోని వి.ఆర్. ఫంక్షన్ హాలు నందు ఘనంగా జరిగింది. కొత్త వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.





నిన్నటి తరం నేటి కథ - నేటి తరం రేపటి వ్యధ

# మిథునం

ఇది వ్యథ అనడం కరెక్టో కాదో తెలియదు కాని కేవలం ఒక్క బిడ్డతో పరిమితం చేసుకుని ఆ ఒక్క బిడ్డ ఏ అమెరికాలోనో, ఆస్ట్రేలియాలోనో పెద్దస్థాయిలో వుండాలని కలలు కనే వారికి హెచ్చరికతో కూడిన చక్కని సందేశం ఈ "మిథునం" కథ.

భరణి దర్శకత్వం, ఆయన కలం నుండి జారిన మాటల తూటాలు కథని నడిపించినతీరు అమోఘం అద్భుతం. ఇది మన కుటుంబ కథ అంటూ క్యాప్షన్‌తో విడుదలైన ఈ సినిమా డబ్బు సంపాదిస్తుందో లేదో తెలియదుకాని వెలకట్టలేని అవార్డులను సొంతం చేసుకుంటుందనడంలో సందేహంలేదు.

తాము కని పెంచిన తమ బిడ్డలు తమకు కనిపించకుండా ఎక్కడో విదేశాల్లో స్థిరపడిపోతే వృద్ధాప్యంలో తమకు తామే ఒకరికి ఒకరు తోడుగా, తమకెదురుగా కనిపించే ఆవుదూడలు, పూలమొక్కలు, తమ చుట్టూవున్న పరిసరాలే తమ బిడ్డలనుకుంటూ, ఒకరిపైఒకరు ఛలోక్తులు వేసుకుంటూ శృంగారానికి మనసే కాని వయసుతో సంబంధంలేదన్నట్లుగా వృద్ధాప్యంలోనైతం సరసాలసంసారాన్ని సాగించే అప్పలరాజు, బుజ్జిల కథే "మిథునం".

యస్.పి.బాలసుబ్రహ్మణ్యం, లక్ష్మిలు ముఖ్య భూమికలు పోషించిన సినిమాలో వారి నటన చూసిన వారెవరైనా వారు నిజంగా వృద్ధాప్యంలో వున్న అసలైన భార్య భర్తలని భావిస్తారే తప్ప, ఇది సినిమా అని, తెరపై తాము రెండు పాత్రలని వీక్షిస్తున్నామని అనుకోరు.

నేటి సమాజంలో ఎక్కువ భాగం జరుగుతున్న సంఘటనలతో వాస్తవాలకు అతి దగ్గరగా ఈ సినిమా కథ వుంటుంది. తమ బిడ్డలకి దూరంగా ఉంటున్న ప్రతి అమ్మా, నాన్న వీరిద్దరిలా వుండలేకపోయినా వుంటే ఎంత బావుంటుందో అన్న అనుభూతి ఈ సినిమా వారికి కల్పిస్తుంది.

బిడ్డలకు ఇప్పటికే దూరంగా వుంటున్న నిన్నటి తరానికి, రాబోవు రోజుల్లో తమ బిడ్డలకు తాము దూరం కాబోతున్న నేటి తరానికి ఒక చక్కని సందేశం ఈ "మిథునం".

ఆర్థికంగా ఈ సినిమాలో తనకు డబ్బులు రాకపోయిన పరవాలేదని నిర్మాణ సారథ్యాన్ని వహించిన ఆనంద్ ముయిదారావుకి సాహసోపేతమైన బాధ్యతను తనపై వేసుకుని సినిమాకి మాటలను, స్క్రీన్‌ప్లేని అందించి తానే దర్శకత్వం వహించిన తనికెళ్ళభరణికి ఇక పాత్రలతో నటిస్తున్నామన్న సంగతి మరచి జీవించిన బాలు, లక్ష్మిలకు వారి సినీరంగజీవితంలో ఈ సినిమా ఓ మైలురాయిలాంటిదే! వీణాపాణి నాథం, జేసుదాసు గానం ఈ సినిమాకి అదనపు హంగులు. ఈ సినిమా యూనిట్ అందరికీ అభినందనలు చెప్పాల్సిందే.

## నెల్లూరులో "మిథునం" సందడి

నెల్లూరు గర్వించే గాయకుడు యస్.పి.బాలసుబ్రహ్మణ్యం ప్రధానపాత్ర పోషించిన "మిథునం" విడుదల సందర్భంగా మురళీకృష్ణ హోటల్స్ అధినేత గ్రోసుగోపాలయ్య తన సహచార మిత్రులతో థియేటర్ వద్ద సందడి చేశారు. లీలామహల్‌లో తొలి షో సందర్భంగా కేక్ కట్‌చేసి సినిమా యూనిట్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# గూడూరు డివిజన్ వార్తలు

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



సిసిరోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పయనిస్తోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. 5వ తేదీ గూడూరు మండలంలోని పోటుపాలెం క్రాస్‌రోడ్డు నుంచి గూడూరు పట్టణంలోకి వచ్చే సిసిరోడ్డును ఆయన ప్రారంభించారు. గూడూరు చెరువుకట్ట కింద భాగాన కాలువ నిర్మించి డబుల్ సిసిరోడ్డు నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వం స్టేడియంలో జరిగిన ఆరోవిడత భూపంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరో విడత భూపంపిణీ కార్యక్రమంలో గూడూరు డివిజన్‌లోని భూమిలేని రైతులకు 1403 ఎకరాల భూమి పంపిణీచేసినట్లు తెలిపారు. కొత్తగా 980మంది కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 3524 మంది మహిళలకు ఉచితగ్యాస్ కనెక్షన్లు, 3183మంది మహిళలకు 8.10కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు, 247గ్రూపులకు 4.47కోట్ల రూపాయల రుణాల పంపిణీ చేసినట్లు, 20727 రేషన్‌కార్డుదారులకు నూతనంగా కూపన్లు పంపిణీ చేశామన్నారు. గూడూరు డివిజన్ వ్యవసాయ పరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా నాయుడుపేట పట్టణాన్ని మరో కొత్త రెవెన్యూ డివిజన్‌గా చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి ఎంపి చింతా మోహన్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు బల్లి దుర్గాప్రసాద్‌రావు, పరసా వెంకటరత్నం, కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ లక్ష్మీకాంతం, సబ్ కలెక్టర్ జె.నివాస్, డిఎస్పీ కె.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ వర్ధంతి





మాకు మార్గదర్శకులు,
మా కుటుంబ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేసిన ఆదర్శమూర్తి, మా పెద్దదిక్కు

**శ్రీ నలుబోలు మల్లయ్యనాయుడు గారు**

పరమపదించి జనవరి 10, 2013 నాటికి రెండేళ్ళు గడుస్తుంది.

**ద్వితీయవర్ధంతి:**

తే.17.01.13దితిథుల ప్రకారం నెల్లూరు, పొదలకూరురోడ్డు, నేతాజీనగర్‌లోని మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయుడమైనది.

వారి దివ్యస్మృతిలో...

కుమారులు - కోడళ్ళు
నలుబోలు బలరామయ్యనాయుడు - పద్మావతి
నలుబోలు కామేశ్వరరావు B.E - భారతి

మనుమలు మనుమరాండ్రు
ఎన్.కౌటిల్య, USA, ఎన్.కౌముది, USA

భార్య - నలుబోలు బాలమ్మ

మనుమలు - మనుమరాండ్రు
నలుబోలు మదన్‌మోహన్ - మల్లిక
శ్రీలక్ష్మి - ఆరి లీలామోహన్
చందన - కొప్పల్లి రాజశేఖర్
మునిమనుమలు: ఎ.మనీష్, ఎ.తనీష్, కె.అశ్రిత్
మునిమనుమరాలు: యన్.హాసిని

# పాతబస్తీనా? పాకిస్థానా?

- మితిమీరిన ఓవైసీ సోదరుల ఆగడాలు
- ఉదాసీనం వీడని పాలకులు

సౌదీఅరేబియా... పాకిస్థాన్... జోర్డాన్... ఇరాక్... కువైట్... మతమే ప్రామాణికంగా పాలనసాగే దేశాలు ఇవి. ఒక మైనార్టీ మతస్థుడు అక్కడి మెజార్టీ ప్రజలు విశ్వసించే దైవాన్ని దూషిస్తే పరిణామాలు ఏ విధంగా వుంటాయి? ఆ దూషించిన వ్యక్తి మెడకాయ మీద తలకాయ వుండదు. మతపరమైన ఈ దేశాలలోనే కాదు ప్రజాస్వామ్య బద్ధంగా వున్న దేశాలలో సైతం అక్కడి ప్రాచీన మత సంస్కృతిని కించపరిచే విధంగా ఎవరైనా మాట్లాడితే అక్కడి చట్టాలు కఠినంగా స్పందిస్తాయి.



మరి మన దేశంలో... ఇక్కడి మత సంస్కృతిని ఎవరు ఎంతగానైనా దూషించవచ్చు. మెజార్టీ మతస్థుల మనోభావాలను ఎవరు ఎంతగానైనా దెబ్బతీయవచ్చు. ఇక్కడ కోట్లాదిమంది ప్రజలు పూజించే దేవతామూర్తులను ఎన్ని రకాలుగానైనా తిట్టవచ్చు. అంతెందుకు... ఆ దేవతా మూర్తుల చిత్రాలను నగ్నంగా కూడా గీయవచ్చు. దానికి మనవాళ్ళు పెట్టిన ముద్దుపేరు కళాదృష్టి. మన దృష్టి లోపానికి ఇది నిదర్శనం.

మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తాను భారతదేశంలో వున్నానుకోవడం లేదు. పాకిస్థాన్‌లోనో, ఆఫ్ఘనిస్థాన్‌లోనో వున్నానుకుంటున్నట్లున్నాడు. తాలిబన్‌లకంటే దారుణంగా మాట్లాడి నూరు కోట్లమంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేసాడు. ఎమ్మెల్యేగా వుండి బహిరంగసభలో హింసోన్మాదాన్ని రెచ్చగొట్టేలా మాట్లాడడమే కాకుండా, కోట్లాదిమంది ప్రజలు ఆరాధించే దేవతా మూర్తులను సైతం అవహేళన చేసాడు. ఈ దేశంలో వందకోట్ల మంది హిందువులున్నారు... 25కోట్ల మంది ముస్లింలు వున్నారు... 15నిముషాలు పోలీసులు పక్కకు పోతే మేమేంటో చూపిస్తాం అని బహిరంగంగా అన్నాడంటే... మనసులో అతను తోటి భారతీయుల పట్ల ఎంత విద్వేషం పెంచుకుని వున్నాడో అర్థమవుతుంది.

అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై ప్రభుత్వం స్పందించాలి. కాని మన పాలకులకు అంత ధైర్యం వుందా? సొంతంగా కేసులు పెట్టి అరెస్ట్‌చేసే సాహసం చేస్తుందా? అక్బర్ మాటలతో మనసులు గాయపడ్డ ప్రజలు ఆయా పోలీసు స్టేషన్‌లలో విడివిడిగా కేసులు దాఖలు చేసారు. దీంతో మొదట నాంపల్లి కోర్టు ఆదేశించడంతో ఉస్మానియా పోలీస్ స్టేషన్‌తో పాటు నిర్మల్, ఇంకా పలు స్టేషన్‌లలో ఆయన మీద కేసులు దాఖలయ్యాయి. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలలో వ్యక్తులు స్వచ్ఛందంగా అక్బర్‌పై కేసులు పెడుతూనే వున్నారు. అక్బర్‌ను అరెస్ట్ చేసే విషయంలో సైతం రాష్ట్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణినే అవలంభించింది. ఆయన సహకరించబట్టే అరెస్ట్ చేసినట్లుగా వుంది. లండన్ నుండి వచ్చిన అక్బర్‌ను ఎయిర్‌పోర్టులోనే అరెస్ట్‌చేసి వుండొచ్చు. ఆయన ఎయిర్‌పోర్టులో దిగి వేలాదిమంది కార్యకర్తల స్వాగతాలతో ఇంటిదాకా వూరేగింపుగా పోవడం, ఆయనను ఎక్కడ అరెస్ట్ చేస్తారోనంటూ ఎంఐఎం కార్యకర్తలు ఆందోళనకు దిగడం... ఇదంతా కూడా తప్పు చేసినా కూడా మేం హీరోలమే అనిపించుకోవడానికి ఆస్కారమిచ్చినట్లవుతుంది.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ సైనిక చర్యతో హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైపోయింది. జవహర్‌లాల్ నెహ్రూ విధానాలనే నమ్ముకుని వుంటే ఈరోజుకు కూడా భారత్‌లో పాతబస్తీ మరో పాకిస్థాన్‌లా వుండేది. పక్కలోబల్లెమై పోయేది. కాని ఇప్పుడు ఓవైసీ సోదరులు దీనిని మరో పాకిస్థాన్‌గా మార్చాలనుకుంటున్నట్లుగా వుంది. ఎందుకంటే ఇక్కడ చట్టాలు వర్తించవు... మంత్రులూ పర్యటించరు. వాళ్ళు చెప్పిందే చట్టం... వాళ్ళు చేసిందే శాసనం. అధికారంలో వున్న వారి రాజకీయ అవసరాల వల్లే పాతబస్తీలో ఓవైసీ బ్రదర్స్ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండాపోతుంది. దేశంలోవున్న ముస్లిందరికీ వీళ్ళు ఒరగబెట్టేదేమీ లేదు. మైనార్టీలు భారతీయ సంస్కృతిలో కలిసిపోయారు. ఈ దేశంలో తామూ ఒక భాగమేననుకుంటున్నారు. ఓవైసీ లాంటివాళ్ళు ముస్లింలను ఈ దేశం నుండి మతం పేరుతో వేరుచేసే ప్రయత్నం చేస్తున్నారు.

అక్బర్ విషయంలో రాష్ట్రంలోని ఇతర రాజకీయ పార్టీలు కూడా ఉదాసీన వైఖరే అవలంభించాయి. కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపా వంటి పెద్ద పార్టీలు ఆయన వ్యాఖ్యలను గట్టిగా ఖండించలేక పోయాయి.

వీరికంటే వామపక్ష నాయకులే నయం. బీజేపీవాళ్లే నిరసనలకు దిగారు. కాని ముస్లింలకు ఓవైసీ సోదరులు ప్రతినిధులు కానట్లే, హిందువులకు బీజేపీ ప్రతినిధి కాదన్న విషయాన్ని ఈ పార్టీలు కూడా గుర్తించాలి.

మతం పేరుతో జరిగే ఏ కుతంత్రాన్నయినా ప్రతి ఒక్కరూ ఖండించాలి. మతాల పేరుతో తమ రాజకీయ అవసరాలు తీర్చుకోవాలనుకునే మతోన్మాదులకు బుద్ధి చెప్పాలి. ఆరోజు కోసం అందరం ప్రయత్నించాలి.

## శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఒకే రోజు రెండు కళ్యాణాలు



**జనవరి 26 ఉదయం, సాయంత్రం..!**

"నిత్య కళ్యాణం పచ్చతోరణం" అన్న మాటలు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి విషయంలో అక్షరసత్యాలవుతున్నాయి. ధార్మికసలహామండలి సభ్యుడు వాకాటి విజయకుమార్‌రెడ్డి సారథ్యంలో శ్రవణానక్షత్ర కళ్యాణం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుని ప్రాచుర్యంలోకి రావడమే కాకుండా శ్రవణా నక్షత్రంతో సంబంధం లేకుండా సైతం స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించడానికి అనేక సంస్థలు, భక్తులు ముందుకు వస్తున్నారు.

ఈ క్రమంలో భాగంగా జనవరి 26వతేదీ శనివారం ఉదయం 10.30 నిముషాలకు "మాగుంట లేఅవుట్ రెసిడెంట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో సి.పి.ఆర్. కళ్యాణ మండపంలో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ వైభవాన్ని నిర్వహించడానికి కమిటీ సన్నాహాలు చేస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందుధర్మ ప్రచార పరిషత్ సారథ్యంలో ఈ కళ్యాణ వేడుక జరగబోతోంది. ఇదేరోజు సాయంత్రం 6గంటలకు వేదాయపాళెంలోని "సింహపురి గణేష్ ఉత్సవ కమిటి" పర్యవేక్షణలో కూడా యస్.వి.ఆర్. స్కూలు ఆవరణలో శ్రీవారి కళ్యాణాన్ని జరపడానికి నిర్ణయించారు. ఒకేరోజు నెల్లూరులో స్వామివారికి రెండు కళ్యాణాలు జరగబోవడం విశేషం.




కరెంటుఛార్జీలను పెంచడాన్ని నిరశిస్తూ ఈనెల 6వ తేదీన నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద 'అంధనిరసన' ప్రదర్శన చేస్తున్న వైకాపా నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మందా బాల్జీ, కె.వి.రాఘవరెడ్డి, రూప్‌కుమార్ తదితరులు










Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY**, Executive Editor-**G.SREENIVASULU REDDY**.